నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
ఆదివారం ఏప్రిల్ 28 , 2024 www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికల పర్వం కొనసాగుతుంది.జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ దళితబంధు జిల్లా డైరెక్టర్ లపంగి నర్సింహ,అంతంపేట ఎంపీటీసీ బంతిలాల్,బీఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ రజాక్ శనివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,ఎంపీటీసీలు గండికోట రాజమణి హరికృష్ణ,సిలివేరు విష్ణు,లెంకలపల్లి మాజీ సర్పంచ్ పాకనగేష్, మాదగోని జంగయ్య,గంటకృష్ణ,అయితారాజు స్వామి, శ్రీశైలం,సురిగి ముత్తయ్య, సంపత్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆకాంక్ష హైస్కూల్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-హాలియా



ఈనెల 21న నల్లగొండ జిల్లాలోని మేకల అభినవ్ స్టేడియంలో అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగుపందెంలో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచిన అఖిల్ 9వ తరగతి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు.ఈనెల 27,28వ తేదీలలో సూర్యాపేట జిల్లాలోని శ్రీ డిగ్రీ కళాశాలలో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్ష హైస్కూల్ పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు,ప్రిన్సిపాల్ మోదాల రవీందర్,వైస్‌ప్రిన్సిపాల్ కరీం, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్‌యాదవ్ అభినందనలు తెలిపారు.

బీజేపీ నాయకులను తరిమికొట్టండి

- మతోన్మాద శక్తులను అడ్డుకోండి
- సీపీఐ(ఎం) ప్రచార సభలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ -నార్కట్‌పల్లి





నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తానని చెప్పేసి ఎక్కడ ఉద్యోగాలు ఇవ్వలేదు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పిస్తానని కల్పించకపోగా రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చాడు 60 70 సంవత్సరాల నుంచి కూడబెట్టిన ప్రభుత్వ రంగ ఆస్తులన్నిటిని అపన్నంగా కార్పొరేట్లకు అమ్మేసిన బీజేపీ నాయకులను తరిమికొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎండి.జహంగీర్ గెలుపు కోరుతూ మండల పరిధిలోని నార్కట్ పల్లి, ఔరవాణి, ఎల్లారెడ్డిగూడెం గ్రామాల్లో అభ్యర్థితో జహంగీర్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ విదేశాల్లో ఉన్న నల్ల డబ్బును వెనక్కి తీసుకొస్తానని పేదల ఖాతాల్లోకి జమ చేస్తానని హామీ ఇచ్చి పది సంవత్సరాల లో ఏ ఒక్కటి హామీనెరవేర్చని బీజేపీ నాయకులకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఓటు ఎందుకెయ్యాలో ప్రతి ఒక్కరూ నిలదీయాలని పిలుపునిచ్చారు. మోడీ కార్పొరేట్ శక్తులకు బాగు చేయటానికి ప్రజల ఆస్తులను మొత్తం కూడా కొల్లగొట్టి వారిచేతుల్లో పెట్టాడన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మోడీ ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేసి కేసు నమోదు చేయాల్సిన అవసరముందన్నారు. ప్రధానమంత్రి హోదాలో ఉండి అనేక రకాల తప్పుడు ప్రచారాలు చేస్తూ ,తప్పుడు పద్ధతులు మాట్లాడుతున్నాడన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో నల్లగొండ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిచిన తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తాడా పార్లమెంటులో మాట్లాడగలుగుతారా అన్నారు. అక్రమంగా సంపాదించుకున్న డబ్బు మళ్ళీ ఇప్పుడు ఎన్నికల్లో ఖర్చుపెట్టి సంతలో సర్కులాగా ఓట్లు కొనుక్కొని పదవుల్లో కొచ్చి మళ్ళీ వందల వేల కోట్ల రూపాయలు సంపాదించుకోవడానికి వచ్చాడు తప్ప వాళ్ళు ప్రజలకు సేవ చేయడానికి కాదు అని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ వాళ్లందరూ ఒకటే పార్టీలు వేరైనా జెండాలు వేరైనా వాళ్ళ బుద్ధులు, ఆలోచన ఒకటే అన్నారు. సేవ చేసే నాయకుడు , కష్టజీవుల నాయకుడు 30ఏండ్ల నుంచి పేద కుటుంబం నుంచి వచ్చిన ఎండి.జహంగీర్ ఎత్తిన జెండా దించకుండా అనేక పోరాటాలు నడిపిస్తూ నకిరేకల్ నియోజకవర్గ నకిరేకల్ సెక్రెటరీ ఉన్నాడని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం పోరాటం ,మూసి నది ప్రక్షాళన జరగాలని చెప్పి పాదయాత్రలు చేశారన్నారు. నిజాయితీగా ఎన్ని నిర్బంధాలు ఎన్ని కష్టాలు వచ్చినా వాటన్నిటిని ఎదుర్కొని తట్టుకొని ఆయన సర్పంచిగా అవార్డు పొందిన ఘనత ఎండి జహంగీర్ ది అన్నారు. అసలైన ప్రజా నాయకుడు ఎవరైనా అంటే సీపీఐ(ఎం) నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి జహంగీర్ అని అన్నారు. జహంగీర్‌కు ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి. రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, వేముల ఆనంద్ ఎస్సార్ వెంకటేశ్వర్లు, అవిసెట్టి శంకరయ్య, మల్ల మహేష్, జిట్ట సరోజ, ఆమనగంటి వెంకటేష్, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు సిఐటియు నాయకులు చింతపల్లి బయన్న, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంట్ బరిలో సీపీఐ(ఎం) పోటీలో ఉంటుంది

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి



భువనగిరి పార్లమెంట్ బరిలో సీపీఐ(ఎం) పోటీలో ఉంటుందని ,కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తూ పోటు నుంచి తప్పుకుంటున్నామని వస్తున్న వార్తల్లో నిజం లేదని ప్రజలు నమ్మొద్దని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు.సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి .జహంగీర్ గెలుపు కోరుతూ మండల పరిధిలోని ఏపీ లింగోటం, తొండ్లయి గ్రామంలో శనివారం ఎంపీ అభ్యర్థి జహంగీర్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) అభ్యర్థులు పోటీ లేని చోట మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇస్తున్నామన్నారు. ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) ప్రజలు పట్టం కట్టాల్సిన అవసరం వచ్చిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిత్యావసర ధరలు పెంచేసి, పెట్రోల్ డీజిల్ గ్యాస్, సామాన్యునికి జేబుల నుంచి డబ్బులు లాక్కొని ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. కుల మతాల మధ్య చిచ్చుపెట్టి సోదర భావాన్ని చెడగొట్టి లబ్ది పొందుతున్నారన్నారు. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గతంలో పార్లమెంట్ సభ్యునిగా పనిచేసే ప్రజలకు మోసం చేయడంతో గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని , ఆ పార్టీలో మొహం చెల్లేక మరో ముసుగులో బరిలో ఉన్నారని ఆయన జాగ్రత్తగా ఉండాలన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం కృషి...

- ఎంపీ అభ్యర్థి ఎండి. జహంగీర్

రైతాంగానికి , ప్రజల కోసం సాగునీటి ప్రాజెక్టులైన బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం, ప్రాజెక్టు, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువ నిర్మాణానికి కృషి చేస్తానని సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిన సమయం ఆసన్న మైందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు నార్కట్‌పల్లి మండల కేంద్రంలో తనతో పాటు చర్చకు రావాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోదరులు, బూర నర్సయ్య గౌడ్, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించి ఏం అభివృద్ధి సాధించారో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. విద్యా వైద్య ఉపాధి రంగాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

జహంగీర్ కు బ్రహ్మరథం..

మండలంలోని ఏపీ లింగోటం, తొండలవాయి, నార్కట్ పల్లి, ఔరవాణి, ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో గ్రామ ప్రజలు ఆదరించి పూలదండలతో, శాలువాలతో సత్కరించి, బ్రహ్మరథం పట్టారు. నార్కట్పల్లి పట్టణంలో నల్గొండ చౌరస్తా నుంచి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, దండు రవి, మహమూద్ అలీ, ఎస్కే నన్నేసాహెబ్, అవనిగంటి ఐలయ్య, నరేష్ జాల యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మరో ఉద్యమానికి బీఆర్ఎస్ శ్రీకారం

- అలుపెరగని ఉద్యమం చేసి తెలంగాణ సాధించాం
- కోమటిరెడ్డి బ్రదర్స్ జీవితంలో నిజాలు మాట్లాడలేదు
- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



బీఆర్ఎస్ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతోందని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ కోసం అలుపెరగని ఉద్యమం చేసి తెలంగాణ సాధించామని తెలిపారు. మోసపూరిత హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ప్రజలను మోసం చేసి గోసకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌కు పిల్లమూకలు ఓ లెక్క కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకా ఆకలీ చావులు, ఆత్మహత్యలు పెరిగాయని ప్రజలు ఉపాధి కోసం మళ్లీ విదేశాల బాట పట్టాల్సి వచ్చిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చని పంటలతో కళకళ లాడే భూములు బీడుగా మారాయన్నారు. పదేళ్లలో అత్యద్భుతంగా నిర్మించిన తెలంగాణను మూడు నెలల్లోనే కుప్పకూల్చారని విమర్శించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ జీవితంలో ఏనాడూ నిజాలు మాట్లాడలేదని దుయ్య బట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి,నల్గొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి,రవీంద్ర నాయక్, చిరుమర్తి లింగయ్య, భాస్కర్ రావు, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవాలి

- ఛాయా సోమేశ్వర ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాదే

నవతెలంగాణ -నల్లగొండ టౌన్



ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవాలని హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాదే అన్నారు. పట్టణంలోని పానగల్ లో శ్రీ చాయసోమేశ్వరాలయాన్ని శనివారం సందర్శించి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మెన్ గంట్ల అనంత రెడ్డి ఆధ్వర్యంలో చీఫ్ జస్టిస్ హైకోర్టు జడ్జికి వేద పండితులచే పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం చీఫ్ జస్టిస్ గర్భగుడిలోని శివలింగానికి ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ గంట్ల అనంతరెడ్డి, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ జ్ఞాపకాన్ని అందజేసి ఆలయ విశిష్టతను చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జిలు బి. విజయసేన్ రెడ్డి, టి. వినోద్ కుమార్, కే లక్ష్మణ్, జిల్లా జడ్జి ఎం. నాగరాజు, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, అడిషనల్ ఎస్పీ రాముల నాయక్, డీఎస్పీ శివరాంరెడ్డి, ఆలయ ఈవో సత్యనారాయణ, ఆలయ అర్చకులు అజయ్ కుమార్, ఉదయ్ కుమార్, రామలింగేశ్వర శర్మ, సోమశేఖర్, రవి, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ- చిట్యాల టౌన్

మురుగు కాలువలో పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం పట్టణకేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మున్సిపాలిటీ పరిధిలో వేణుగోపాలస్వామి వెంచర్ నుండి వరి పొలాలకు వెళ్లే దారిలో మురుగు కాలువలో వ్యక్తి మృతదేహం ఉన్నదని మున్సిపాలిటీ సిబ్బంది పోలీసులకు ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. గత కొద్దిరోజుల క్రితం పట్టణంలో మేకల బిక్షం (59) తప్పిపోయాడని సమాచారం ఉండడంతో అతని కుమారుడిని మేకల మధును సంఘటనా స్థలానికి పిలిపించి మృతదేహాన్ని గుర్తించడంతో మేకల బిక్షమని తేలింది ఈనెల 21న మేకల బిక్షం ఇంటి నుండి వెళ్లి ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడి కాల్వ ప్రవాహానికి కొట్టుకొని పోయి చనిపోయాడని ఎస్ఐ సైదా బాబా తెలిపారు.

గంజాయిని తరలిస్తే కఠిన చర్యలు : డీఎస్పీ

నవతెలంగాణ- కేతపల్లి



గంజాయి మాదక ద్రవ్యాలను తరలిస్తే చిట్టరితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శివరాం రెడ్డి హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. 65 నెంబర్ జాతీయ రహదారిపై కొర్లపాడు టోల్ ప్లాజా వద్ద శనివారం తనిఖీలు నిర్వహిస్తుండగా ఒరిస్సా కు చెందిన చీటు నాయక్ ,ముంబై కి చెందిన ముస్తాఫ్ అఫ్తాబ్ అన్సారి సహనాజ్ ఇంతియాజ్ ఖాన్‌లు 24 కిలోల సుమారు 6 లక్షల విలువ చేసే గంజాయిని సంచులలో పెట్టుకుని లారీ దిగి టోల్ ప్లాజా వద్ద పక్కకు పోతున్నారు. అనుమానాస్పదంగా ఉన్న వారిని పోలీసులు పట్టుకున్నారు. ఈ ముగ్గురు ఒరిస్సా చెందిన మనోజ్ నుంచి గంజాయిని సేకరించి ముంబైలో మైకేల్ అను అతనికి విక్రయించేందుకు ఒప్పందం చేసుకున్నారు. ముగ్గురు ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో శాలిగౌరారం సిఐ శ్రీనివాస్ రెడ్డి కేతేపల్లి ఎస్సై శివతేజ పాల్గొన్నారు.

జనార్ధన్ రావు చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన సంధినేని జనార్ధన్ రావు దశదినకర్మ శనివారం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ ప్రతినిధులు ఉన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించండి


నకిరేకల్


చండూరు

నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని తాటికల్ రోడ్ లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ ప్రజా గొంతుక సిపిఎం అభ్యర్థి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. రానున్న ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశం సర్వనాశనం అవుతుందన్నారు. మోడీ 10 ఏళ్ల పాలనలో పేద వర్గాలను విస్మరించి కార్పొరేట్ వ్యవస్థలను పెంచి పోషించాడని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తుందని విమర్శించారు. సిపిఎం అభ్యర్థులను పార్లమెంటుకు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిపిఎం అభ్యర్థులను పార్లమెంటుకు పంపిస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు సకుంట్ల నరసింహ, ఏర్పుల రాజేశ్వర్, ఒంటిపాక జమదగ్ని పాల్గొన్నారు.

చండూరు : పేద ప్రజల పక్షాన నిత్యం సీపీఐ(ఎం) పోరాడుతోందని, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఎండి .జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35ఏండ్లుగా పేద ప్రజల కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన జహంగీర్ ను గెలిపించాలని కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీల పొట్టలు కొడుతూ నిధులకు కోత పెట్టిందని అన్నారు మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసేయాలని ఆలోచన వెనక్కి తీసుకొని పని దినాలు కూడా 200 రోజులు పెంచాలని డిమాండ్ చేశారు. అమూల్యమైన ఓటు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై వేసి కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపిస్తే ఇలాంటి అనేక చట్టాలను తీసుకురావడానికి దోహదపడుతూ పేద ప్రజల పక్షాన నిలబడే జహంగీర్ నుగెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, చండూరు మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, గౌసియా బేగం, కొత్తపెల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆస్పత్రికి సొంత భవనం నిర్మించాలి

- పెండింగ్ అద్దె బకాయిలు చెల్లించి రోగులకు వైద్య సేవలందించాలి
- ఈఎస్ఐ ఆస్పత్రి ఎదుట సీఐటీయూ ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ



కార్మికులకు వైద్య సేవలు అందించే ఈఎస్ఐ ఆస్పత్రికి సొంత భావన నిర్మించి ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు దబ్బికార్ మల్లేష్ మాటాడుతూ నియోజవర్గ వ్యాప్తంగా సుమారు 20 వేల మంది కార్మికులు ఉన్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో పనిచేస్తున్నారని చెప్పారు. వీరందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జూలకంటి రంగారెడ్డి సహకారంతో ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆస్పత్రిని మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఈ ఆసుపత్రిలో వేలాదిమంది కార్మికులు వైద్య సేవలు పొందుతున్నారని అద్దెభవనాల్లో కొనసాగడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.19 నెలలుగా భవనం అద్దె చెల్లించకపోవడంతో భవనం యజమాని తాళం వేశారని దీనివలన కార్మికులకు వైద్య సేవలు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎన్ఎస్పీ క్యాంపులో అనేక క్వాటర్స్ ఖాళీగా ఉన్నాయని వాటిలో ఈఎస్ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేసి సొంత భవనం నిర్మించి కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఆస్పత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యులను నియమించాలని ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మూడవత్ రవినాయక్, వినోద్‌నాయక్, జన్నయ్య శ్రీను, దేవయ్య, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి ఎమ్మెల్యే సన్మానం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల ప్రింట్ మీడియా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి ఏరుకొండ రామును, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి ముత్యాలును కమిటీ సభ్యులను శనివారం స్థానిక ఎంపీపీ కార్యాలయం నందు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమైనదని ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తారని వార్తలను ఉన్నది ఉన్నట్టుగా నిర్భయంగా రాయాలని అన్నారు. త్వరలో విలేకరుల సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, బొడ్డుపల్లి సైదులు, వివిధ పత్రికల విలేకరులు సిహెచ్ శ్రీధర్, వెంకటేశ్వర్లు, మైనుద్దీన్ సిహెచ్ కార్తీక్, మహేందర్ ,భూతరాజు ఆంజనేయులు, కుంభం గిరి, భూతరాజ్ సైదులు, ఆర్ సేవ, ఏ సతీష్, ఖదీర్ తదితర విలేకరులు పాల్గొన్నారు.

వేసవి సెలవులుఅంగన్‌వాడీపిల్లలకు వర్తించవా..!

- పిల్లలకు తప్పని భానుడి సెగలు
- ఆందోళనలో చిన్నారుల తల్లిదండ్రులు

నవతెలంగాణ-పెద్దవూర

ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు సెలవులిచ్చి, చిన్నారులుఉండే అంగన్‌వాడీ కేంద్రాలకుమాత్రం ససేమిరా అంటుండడంతో ఐదేళ్లలోపు వయసున్న పిల్లలుఅవస్థలు పడుతున్నారు. ఈ ఏడాది ఎండలు బాగా పెరిగాయి. దీంతో చిన్నారులకు భానుడి సెగ తప్పేట్టు లేదు.ప్రభుత్వం వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నెల 24 నుంచి జూన్ 11 వరకు 50 రోజులపాటు వేసవి సెలవులను ప్రకటించింది.

అంగన్‌వాడీ కేంద్రాలను మండుటెండలో సైతం నిర్వహిస్తుండడంతో చిన్నారులకు వేసవి సెగ తప్పదని ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 2093 అంగన్వాడీ కేంద్రాలు వున్నాయి. అనుముల, చింతపల్లి, దామరచర్ల, దేవరకొండ, కొండమల్లేపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, నకిరేకల్, మునుగోడు ప్రాజెక్టులలో మొత్తం 83,991 మంది లబ్దిదారులు వున్నారు. అందులో అందులో ఆరెళ్ల లోపు చిన్నారులు 28,586,మూడేండ్ల నుంచి సంవత్సరంలోపు చిన్నారులు 19,234మంది, ఆరు నెలల నుంచి ఏడాదిలోపు చిన్నారులు 13,221 మంది ఉన్నారు. అదేవిధంగా అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పెద్దవూర,అనుముల, నిడమనూరు, తిరుమలగిరిసాగర్, మండలాలలో అంగన్‌వాడీ 255 అంగన్వాడీకేంద్రాలలో 12,280 మంది లబ్దిదారులు ఉన్నారు.ఆరేండ్లలోపు వయసున్న చిన్నారులు ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్నారు.

వర్తించని వేసవి సెలవులు

ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలతో పోలిస్తే అంగన్‌వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న చిన్నారులంతా ఏడాది నుంచి ఐదేండ్లలోపు వయసున్న వారే.అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించకుండా వేళల కుదింపుతో సరిపెట్టడం చిన్నారులకు అగ్ని పరీక్షగా మారిందని చిన్నారుల తల్లిదండ్రులు వాపోతున్నారు.వసతుల లేమి, అద్దె భవనాలు, మండుటెండలు, తాగునీటి ఎద్దడి,చిన్నారులకు శాపంగా మారాయి. కొన్ని కేంద్రాలకు తలుపులు కూడా లేని పరిస్థితి ఉంది.జిల్లాలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో సగానికి పైగా కేంద్రాలకు సొంత భవనాలు లేవు. అరకొరగా ఉన్న ప్రభుత్వ భవనాల్లో వసతులు లేవు.కనీసం తాగునీళ్లు కూడా లేవు.వర్షాభావ పరిస్థితుల కారణంగా గత ఏడాది డిసెంబర్ నుంచి ఎండలు అధికమయ్యాయి. అంగన్‌వాడీ కేంద్రాలలో ఫ్యాన్లు కూడా లేవు.నాసిరకం ఫ్యాన్లు ఇచ్చిన కొద్ది రోజులకే కాలిపోయాయి. అద్దె భవనాలకు తగినంత బాడుగ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో గ్రామాలలో వసతులు లేని ఇరుకైన ఇళ్లల్లో కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రాలలో ఫ్యాన్లు అటుంచితే గాలి, వెలుతురు లేక చిన్నారుల కష్టాలు వర్ణనాతీతం. జిల్లాలో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ఉదయం నుంచే భానుడి విశ్వరూపానికి చిన్నారులు విలవిల్లాడిపోతున్నారు.ప్రభుత్వ, ప్రయివేట్ ఎయిడెడ్



పాఠశాలలు, కళాశాలలతోపాటు అంగన్‌వాడీకేంద్రాలకు వేసవి సెలవులు వర్తింపజేయాని జిల్లా ఐసీడీఎస్ పీడీ, కలెక్టర్‌కు చాలాసార్లు అంగన్వాడీ, హెల్పర్స్, అండ్ వర్కర్స్, రాష్ట్ర, జిల్లా యూనియన్ తరుపునుంచి వినతిపత్రాలు అందజేసినా అధికారులు పట్టించుకోవడంలేదని చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.ఐదేళ్లలోపు చిన్నారులు వేసవిలో అంగన్‌వాడీకేంద్రాలకు వెళ్లాలంటే ఎండ తీవ్రతతో అల్లాడుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టి పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు సెలవులు ఇవ్వాలని కోరుతున్నారు.

వేసవి సెలవులు ఇవ్వాలి

అంగన్వాడీ హెల్పర్స్, వర్కర్స్ సీఐటీయు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు.. నిడమానూరు- అంబటి మణెమ్మ

ప్రభుత్వ ప్రయివేట్, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలకు ప్రకటించినట్లుగా అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా వేసవి సెలవులు వర్తింపజేయాలి.ఐదేండ్లలోపు చిన్నారులు వేసవిలో అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లాలంటే ఎండతీవ్రతతో అల్లాడుతున్నారు.అధికారులు చర్యలు చేపట్టి పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు వేసవి సెలవులివ్వాలి.

సోషల్ మీడియాపై నిఘా ఉంచాం

- ఎస్పీ రాహుల్‌హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో సోషల్ మీడియా సైట్లపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పౌరులు బాధ్యతగా నడుచుకోవాలని ఎస్పీ రాహుల్‌హెగ్డే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, పోలీసు శాఖ అధ్వర్యంలో సోషల్ మీడియా మానిటరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నామని పేర్కొన్నారు.ఎవరైనా ఇతర వ్యక్తులను, రాజకీయ పార్టీలను ఉద్దేశించి సోషల్‌మీడియా సైస్ట్ వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ట్విట్టర్ మొదలగు వాటిలో అనుచితమైన వ్యాఖ్యలు, అనుచిత పోస్టింగ్‌లు పెడితే చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఎలక్ట్రానిక్ డివైజ్‌లు సీజ్ చేస్తామని తెలిపారు.

చామలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-నాగారం



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా నాయకులు కడారు రజనీకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారంటీలే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయనానరు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్‌లు తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కడారి సోమయ్య,కొమ్ము యాకస్వామి, చిప్పలపల్లి ఉపేందర్,ఆకారం వెంకటేష్,చిప్పలపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

దేశ రక్షణకు మతతత్వ బీజేపీని ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-అర్వపల్లి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేండ్లుగా అధికారంలో ఉండి ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తుందని,ఈ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడించి లౌకిక ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు.శనివారం అర్వపల్లి మండలకేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ విస్తృస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలు అమలుచేసిందన్నారు.రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి హాని తలపెట్టే విధంగా అనేక రాజ్యాంగవ్యతిరేక చర్యలను తీసుకొచ్చిందన్నారు.సంపన్నులకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ప్రకటిస్తూ ప్రతిసారి ధరలు పెంచుతూ ప్రజలపై భారాలను మోపిందని విమర్శించారు.బీజేపీ ప్రభుత్వం. పెట్రోల్,గ్యాస్,డీజిల్ ధరలను పెంచి భారాలు మోపిందన్నారు.ప్రజాస్వామ్య హక్కులు కాల రాసి రాజ్యాంగ వ్యతిరేక చర్యలను చేపడుతుందన్నారు.కేంద్ర దర్యాప్తు సంస్థలైనటువంటి వాటిని దుర్వినియోగ పరిచిందన్నారు.ప్రతిపక్ష పార్టీలను, నాయకులను లక్ష్యంగా చేసుకొని అక్రమ కేసులు పెట్టి జైలులో పెడుతుందన్నారు.బీజేపీ పదేండ్ల కాలంలో మహిళలు, దళితులు, మైనార్టీలపై దాడులు,హింస పెరిగాయన్నారు.మహిళలకు, మైనార్టీలకు రక్షణ కరువైందన్నారు.బీజేపీ మరొకసారి ఎన్నికల్లో గెలిచేందుకు మతద్వేషాలు రెచ్చగొట్టుతూ ప్రజల మధ్య చీలికలు తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు.పదేండ్లు అధికారంలో ఉండి నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ బూర్జువా పార్టీల మాటలు నమ్మి మోసపోకుండా ప్రజల తరపున నిరంతరం పోరాటాలు చేస్తున్న కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కోట రమేష్,



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, నాయకులు ఎం.వెంకటేశ్వర్‌రావు, శంకర్‌రెడ్డి, నర్సింహారావు,దండా వెంకట్‌రెడ్డి, రజిత,ఓజ శ్రీనివాస్,రాంబాబు వీరవైన రవి, ములకలపల్లి రాములు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హుజూర్ నగర్‌టౌన్

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను కోరారు.శనివారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన టౌన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశంలో సైదులు, కాలంగి నర్సింహారావు,బి.రవి, శీతల, సింధు, కరెంటు శ్రీను, చింతకాయల పర్వతాలు,కొమరబోయిన. రాంబాబు, మామిడి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ట ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్

నవతెలంగాణ-చివ్వెంల

మండల పరిధిలోని దురాజ్ పల్లిలో గల ప్రతిష్ట ఫార్మసీ కళాశాలలో స్టార్‌టెక్ కంపెనీ, హైదరాబాద్ వారిచే మెగా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ డ్రైవ్ నిర్వహించారు.ఈ ప్లేస్ మెంట్ ఎంపిక కొరకు ప్రతిష్ట కళాశాలకు చెందిన చివరి సంవత్సరం డీఫార్మసీ, బీఫార్మసీ, ఎం ఫార్మసీ, ఫార్మా డి,విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.రాతపరీక్ష, మౌఖిక పరీక్ష నిర్వహించి తద్వారా ఎంపిక చేయబడిన విద్యార్థులకు స్టార్‌టెక్‌లో ఆఫర్ లెటర్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉపేంద్ర ఎం. త్రిపారిచే అందజేశారు.అనంతరం జరిగిన సమావేశంలో కళాశాల చైర్మెన్ డాక్టర్ ఎం.శివరామకృష్ణయ్య మాట్లాడుతూ గతేడాది కళాశాలకు NAACA గ్రేడ్ రావడం మాకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు.దీని కొనసాగింపుగా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా స్టార్‌టెక్ వారు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మా విద్యార్థులు 12 మంది ఎంపిక కావటం ద్వారా చివరి సంవత్సరంలో ఉండగానే ఉద్యోగార్థులుగా బయటకు వెళ్లడం మా కళాశాల విద్యార్థులకు, మాకు ఎంతో సంతోషాన్నిస్తుందని తెలిపారు.ప్లేస్‌మెంట్స్ క్రమం తప్పకుండ వివిధ కంపెనీల సౌజన్యంతో మున్ముందు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని చెప్పారు.అనంతరం



స్టార్ టెక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉపేంద్ర ఎం త్రిపాఠి, క్యూసీ మేనేజర్ ఐ, అన్నపూర్ణ, క్యూసీ హెడ్ జయప్రకాష్‌చే జాబ్ ఆఫర్ లెటర్స్ ఎంపిక కాబడిన విద్యార్థులకు అందజేశారు.ఈ సమావేశంలో కళాశాల చైర్మెన్ డాక్టర్ ఎం.శివరామకృష్ణయ్య, సెక్రెటరీ డాక్టర్ ఎం విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ విరాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.మధు, డైరెక్టర్ డాక్టర్ వై.నెట్టికల్లు కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నా వద్దకు రాకండి.. నేనే మీ వద్దకు వస్తా

- ప్రతి వార్డులో కార్యాలయాలను ప్రారంభిస్తా
- సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తా
- మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ,
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ బైరు దుర్గయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజలకు సమస్యలు ఉంటే తన వద్దకు రావద్దని తానే మీ వద్దకు వస్తానని ప్రతి వార్డులో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటానని మాజీమంత్రి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు.మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు బైరు



దుర్గయ్యగౌడ్‌తో పాటు మరో వందమంది నాయకులు కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా శనివారం స్థానిక తాళ్లగడ్డలో ఏర్పాటు చేసిన సభలో దామోదర్‌రెడ్డి మాట్లాడారు.బైరు దుర్గయ్య అజాతశత్రువు అని, ఆయన ఇంట్లో ప్రతి ఏటా తొలి బోనం తానే ఎత్తేవాడినని గుర్తు చేశారు.ఈసారి మళ్లీ బోనం ఎత్తుతానని, అందరం బాగుండాలని ఆ తల్లిని కోరుకుంటానన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో తాను సాంకేతికంగా ఓడినప్పటికీ నైతికంగా గెలిచానన్నారు.పదేండ్లు మంత్రిగా చేసిన ఆయన వెంట పదిమంది లేరని తన ఇంటి వద్ద వందలమంది నేడు సమస్యలంటూ వస్తున్నారన్నారు.సామాన్యులు పేదలు అనేక ఇబ్బందులు పడితే పట్టించుకోలేదని విమర్శించారు. నేడు ప్రజాదర్బార్ పెట్టి ఫోన్ చేసిన నిమిషాల్లో సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ ఎక్కడ మంచిగా డబ్బులు వస్తాయో చూశారు తప్ప ప్రజలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.ప్రజలు సమస్యల పరిష్కారానికి తన వద్దకు రావొద్దని, ప్రతి వార్డులో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి తానే మీ వద్దకు వచ్చి15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించుకొని సమస్యలు పరిష్కరించుకుందామన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలో కొన్ని మొదలు పెట్టామని ఎన్నికల కోడ్ వల్ల కొంత అంతరాయం ఏర్పడిందన్నారు.ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి లను పిలిపించి పట్టణ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చే బాధ్యత తనదేనని పేర్కొన్నారు. ప్రజలు ఏదైనా పని ఉంటే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.అనంతరం పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులకు కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంజద్‌అలీ,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాయకులుశెనగాని రాంబాబుగౌడ్, ఎస్.రాములు,దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

కళాకారుడు గుండా సోమయ్య సేవలు మరువలేనివి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తొలితరం నాటక రంగ కళాకారుడు గుండా సోమయ్య కళరంగానికి నాటక రంగానికి చేసిన సేవలు మరువలేనివి అని నాటక కళారంగం అసోసియేషన్ నియోజకవర్గ నాయకుడు దొంతగాని సత్యనారాయణ అన్నారు.శనివారం స్థానిక కన్యకాపరమేశ్వరి సత్రంలో జరిగిన సంతాప సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు పట్టణంలో మొట్టమొదటి సారిగా టెంట్‌హౌస్ స్థాపించి ప్రజలకు టెంట్ హౌస్ వస్తువులసౌకర్యాలు కల్పించాడన్నారు.ఈ కార్యక్ర మంలో సోమయ్య కుమారులు గుండా నర్సింహారావు, శ్రీనివాస్ కుమార్తె అనిత మిర్యాలగూడ హుజూర్ నగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్



అధ్యక్షులు పొలిశెట్టి నర్సింహారావు, గౌరు శ్రీనివాస్,టెంట్ హౌస్ యజమానులు సత్యనారాయణ, దస్తగిరి ఎస్.కె జానీ, గంజి నర్సింహారావు, ఢిల్లీ విద్యాసాగర్,వీర్లపాటి రమేశ్, గుండా శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మద్దిరాల

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ రజాక్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి,జిల్లా నాయకులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి,నాయకులు నాగెల్లి శ్రవణ్‌కుమార్,వల్లపు యాకయ్య,దామెర్లవెంకన్నరాజు, తాందారి ప్రతాప్‌గౌడ్, గోల్కొండ మల్లేష్,వడ్డాణం మధు,మల్యాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

'శిక్షణాతరగతులకు తప్పక హాజరు కావాలి'

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రెండో విడత శిక్షణా తరగతులకు తప్పక హాజరు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ .వెంకట్రావు తెలిపారు.శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అదనపుకలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంకతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 3 , 4 వతేదీలలో నిర్వహించనున్న శిక్షణా తరగతులకు పీఓలు,ఏపీఓలు తప్పక హాజరు కావాలని పేర్కొన్నారు. నిర్లక్ష్యం వహించిన వారిపై సెక్షన్ 28 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా అధికారులు తమ దిగువ స్థాయి సిబ్బందికి శిక్షణా తరగతుల ఉత్తర్వులను అందజేసి తరగతులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలనితెలిపారు. సెక్టోరల్ అధికారులు లాండ్ ఆర్డర్‌ను పరిశీలించాలని కలెక్టర్ ఎన్నికలు ఎన్నికల విధుల్లో హాజరై సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ట్రెనింగ్ జరిగే ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్స్ లో పోస్టల్‌బ్యాలెట్లు ద్వారా ఓటుహక్కు వినియో గించుకునే



విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు .విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ సొంత ప్రాంతాలలో ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగం కొరకు క్యాజువల్ లీవ్ వారి పని చేసే శాఖ అధికారుల ద్వారా పర్మిషన్ లెటర్ పెట్టాలన్నారు. తహసీల్దార్లు,ఎంఈఓలు, సెక్టోరల్ అధికారులు పోలింగ్‌కేంద్రాలను పరిశుభ్రంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ధ్రువీకరణపత్రం సంతకం చేసి పంపాలని ఆదేశించారు. సెక్టోరల్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు ,పంచాయతీ సెక్రటరీలు వారికి కేటాయించిన విధులను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నలుగురు విలేజ్ పోలీస్ వాలంటీర్స్ ఉంటారని, పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు, ఎన్నికల సిబ్బందికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నాలుగు నియోజకవర్గాల ఎన్నికల అధికారులు పోలింగ్ కొరకు కావలసిన బస్సుల యొక్క వివరాలను ఎలక్షన్ సూపర్డేంట్ పంపించవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు మూడు రోజుల్లో పూర్తయ్యే అవకాశం ఉందన్నారు.శుక్రవారం సూర్యాపేట మార్కెట్‌లో జరిగిన సంఘటనలో చాకచక్యంగా వ్యవహరించి గన్నీ బ్యాగులను హమాలీలకు అందజేసి దగ్గర ఉండి 30 వేల బస్తాలు ధాన్యం కాంటాలు అయ్యే విధంగా చర్యలు తీసుకున్న డీఎం మార్కెటింగ్ కె.నాగేశ్వరశర్మను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పీఓలు,ఏపీఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-తిరుమలగిరి

పట్టణంలో శనివారం మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ఆదేశానుసారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి జెండానుఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ శోభన్‌బాబు, తిరుమలగిరి మున్సిపల్,వివిధ గ్రామాల నాయకులు వెలిశాల గ్రామ మాజీ సర్పంచ్ వీరయ్య, గుండెపురి మాజీ సర్పంచ్ వెంకన్న, మాజీ గ్రంథాలయ చైర్మెన్ మోడేపు సురేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, తాటిపాముల సీనియర్ నాయకులు, ఎర్ర శీను, అడ్డబొట్టు చారి, కొంపెల్లి రామ్మూర్తి గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరు బాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షకీల్,ఎస్టీ సెల్ అధ్యక్షులు యాకూబ్, మధు, నరేష్‌గౌడ్, రవీందర్, వీరేశ్,5వార్డ్ ఇన్‌చార్జి వీరయ్య, సురేష్, అశోక్ పాల్గొన్నారు.



స్టేట్ ర్యాంకు సాధించిన ప్రహర్షిణికి అభినందనలు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఇంటర్ ఫస్టియర్‌లో 466/470 మార్కులు సాధించిన పట్టణానికి చెందిన యలమర్తి ప్రహర్షిణినికి కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి శనివారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన ప్రహర్షిణి క్రమ శిక్షణతో చదివి ఈ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు.ఇదే స్ఫూర్తితో ఇంటర్ ద్వితీయ సంవ త్సరంలో కూడా స్టేట్‌ర్యాంకు సాధించాలన్నారు.పైచదువులకు పూర్తిసహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పట్టణ అధ్యక్షుడు వంగవీటిరామారావు, మున్సిపల్‌వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరావు, అడ్వకేట్ కోటిరెడ్డి,అడ్వకేట్ కొండల్‌రెడ్డి,కౌన్సిలర్ లక్ష్మిప్రసన్న కోటిరెడ్డి,వెంకట్‌రెడ్డి, తెలుగుదేశంనాయకులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చేస్తామనీ ఇచ్చిన హామీ హర్షణీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.2 లక్షల రైతు రుణమాఫీ ఆగస్టు 15 నాటికి చేస్తామని ఇచ్చిన హామీ పట్ల కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి శనివారం హర్షం వ్యక్తం చేశారు. తమ సొసైటీ పరిధిలో 11 కోట్ల రూపాయల రుణమాఫీ రైతులకు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ బుడిగం నరేష్ పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠినచర్యలు

నవతెలంగాణ-నాగారం

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రఘువీర్‌రెడ్డి అన్నారు.శనివారం మండలపరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామాన్ని సమస్యాత్మక గ్రామంగా గుర్తించి కేంద్ర పారామిలటరీ బలగాలచే గ్రామంలో కవాతు నిర్వహించారు.ఎన్నికల ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని గ్రామస్తులకు హెచ్చరించారు.ఎన్నికలకోడ్‌ను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్‌రెడ్డి, కానిస్టేబుల్ ఎల్లయ్య,కేంద్ర పారా మిలటరీ ఏఎస్ఐ బీఎల్ వర్మ,కానిస్టేబుళ్ల తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ-గరిడేపల్లి



మండలపరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశం ఏమగాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండలకార్యదర్శి ఎస్‌కె.యాకుబ్ మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతతత్వ విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, సహజవనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను 100శాతం వాటాలు తెగ నమ్ముతుందని విమర్శించారు.నేషనల్ మానిటేషన్ పేరుతో పాలసీ ద్వారా మౌలికవసతుల లీజు పేరుతో ప్రయివేటీకరిస్తున్న ఉద్యోగులల పీఎఫ్ పెన్షన్ నిధుల ప్రైవేటు ఇన్సూరెన్స్ న్యాచురల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు.కాంట్రాక్టర్ లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి కార్మికులను ఇబ్బంది పెడుతుందన్నారు. కనీస వేతనం నెలకు రూ.26వేలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి శ్రీనివాస్, దోసపాటి భిక్షం, జుట్టుకొండ వెంకటేశ్వర్లు,ఏనాల సోమయ్య, పటాన్, మహబూబ్ అలీ ,సుధాకర్, గూడెపు లక్ష్మయ్య, జీలకర పెంటయ్య, గుండెబోయన సముద్రం పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలలో పోరాడిన వ్యక్తి వీసాల గోవిందు

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజా ఉద్యమాలలో అగ్రభాగాన పోరాడిన వ్యక్తి కామ్రేడ్ వీసాల గోవిందుడు అని అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి అన్నారు. శనివారం పట్టణంలోని లాల్‌బంగ్లాలో సీపీఐఎంఎల్ న్యూ డెమొక్రసీ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు వీసాల గోవిందు 12వ వర్ధంతి సందర్భంగా ఆయన జీవిత సహచరి వీసాల మంగమ్మ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ వీసాల గోవిందు భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం దోపిడీ వ్యవస్థ అంతం కోసం నక్సల్బరీ మార్గాన పయనించిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా సహాయ కార్యదర్శి వి.నర్సింహారావు, విజయ్, మైసయ్య, వీరబాబు, సైదులు, గోపి, వెంకన్న,సలీం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-నూతనకల్



సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు. నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేలు అన్నారు. శనివారం తిరుమలగిరిలో మండల పరిధిలోని చిల్పకుంట్ల చెందిన ,జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డితో పాటు పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి, వివేక్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి,నాయకులు కల్లెం కృష్ణారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, బానాల సుదర్శన్‌రెడ్డి, మల్లారెడ్డి,బత్తుల నాగమల్లు ,కూసు వెంకన్న, బిక్కి శ్రీనాథ్ ఎర్పుకొండ సురేష్,పులుసు రవి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మేడేను ఘనంగా నిర్వహించాలి

గరిడేపల్లి :భవన నిర్మాణ కార్మిక సీఐటీయూ అనుబంధ సంఘం కార్మిక సోదరులందరూ మేడే కార్యక్రమాన్ని ఘనంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేయకుండా నిర్వహించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ కార్మికులను కోరారు. గరిడేపల్లి పట్టణ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు అధ్యక్షతన ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉందని, కార్మికులు పనిచేసే సమయంలో తలపాగాలు చుట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.శీతల పానీయాలు అధికంగా సేవించాలని,శరీర ఉష్ణోగ్రతను తగ్గించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు షేక్ సత్తార్,ఆ సంఘం నాయకులు గుంజరవీందర్, సైదా,హుస్సేన్,పటాన్,కరిముల్లా, శివ, సారయ్య, గురవయ్య, నారాయణ,ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సహజ సిద్ధపద్ధతిలో సాగు చేసే కూరగాయల పంటలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య మాట్లాడుతూ సహజ సిద్ధ పద్ధతి ద్వారా పండిం చిన కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. రోజురోజుకు కూరగాయల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.దీంతో ఆ కూరగాయలు ఆహా రంగా తీసుకోవడం వలన జబ్బుల పాలవుతున్నామన్నారు.ముఖ్యంగా ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి ప్రతి రైతు ఎలాంటి రసాయనాలు వాడకుండా మనకు అందుబాటులో లభించే సహజ సిద్ధ పద్ధతులతో పంటలను సాగు చేయవచ్చున్నారు. నేల ఆరోగ్యంగా ఉండాలంటే పశువుల ఎరువు, జీవామృతం,ఘన జీవామృతం వాడాలని సూచించారు.కూరగాయలలో ఆశించే చీడ పీడలనివారణకు వేపగింజల ద్రావణం, నీమస్త్రం, దశపత్రకషాయం వాడి సమర్థవంతంగా నివారించవచ్చున్నారు. దీంతో నాణ్యమైన పంట దిగుబడి వస్తుందని క్రిమీసంహారక మందుల ఖర్చులు తగ్గి మార్కెట్‌లో అధిక ధరలభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో



ఆదర్శ రైతు పాపారావు, పుల్లయ్య పాల్గొన్నారు.

బీజేపీ శక్తులను ఓడించండి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

బీజేపీ శక్తులను ఓడించి 138 వ మేడే కార్యక్రమాలు జరుపుకోవాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎల్ పద్మ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం విక్రమ్‌భవన్‌లో ఎస్ డి సయ్యద్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాల్లో 29 చట్టాల్లో నాలుగు లేబర్ కోడ్స్ గా విభజించి, 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేశారన్నారు.భవిష్యత్‌లో రైతులను మ్యూజియంలో చూసే పరిస్థితి రాబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రమేశ్, కోశాధికారి వాజిద్, సభ్యులు చిత్తలూరు లింగయ్య, ఎస్‌కె.సయ్యద్, కర్నాకర్, మంగ, పాల్గొన్నారు.

స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

శనివారం సాయంత్రం నల్లగొండ పార్లమెంట్ సంబంధించిన సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ భద్రపరిచిన స్ట్రాంగ్‌రూములను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకట్రావు ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి పరిశీలించారు..స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన సీసీకెమెరాలు, ఫైర్ అలారమ్స్ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈసీఐ నిబంధన ప్రకారం ఈవీఎం స్ట్రాంగ్‌రూములను పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం స్ట్రాంగ్‌రూములను పరిశీలించామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, డీఎం మార్కెటింగ్ నాగేశ్వరశర్మ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



గంజి అనసూర్యమ్మ మృతికి సంతాపం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వ్యక్తిగత సహాయకులు గంజి సాయి నాయనమ్మ గంజి అనసూర్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మెన్



నవతెలంగాణ-చౌటుప్పల్

వలిగొండ ఎక్స్ రోడ్డు నుండి మార్కండేయ దేవాలయం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కృషితో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. బీటీ రోడ్డు నిర్మాణ పనులను నెల రోజుల్లో పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, గోశిక వినయ్, కర్నాటి శ్రీశైలం, ఎరుకలి వినయ్‌కుమార్, నర్సింహా పాల్గొన్నారు.

మేడే సందర్భంగా కార్మిక జెండాలను ఎగరవేయండి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేష్

నవతెలంగాణ-భువనగిరి



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఊరు ,వాడ, బస్తీలలో, కారా?నాలలో కార్మిక జెండాలను ఎగిరేవేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేష్ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆ సంఘంజిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద 8 గంటల పనిని సాధించడం కోసం 138 సంవత్సరాల క్రితం కార్మికులు పోరాడి ప్రాణాలు త్యాగం చేసి పని గంటలను సాధించుకున్నారని ఆనాటి పోరాటం స్ఫూర్తికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక కార్మిక వర్గం మేడే దినోత్సవం నిర్వహించుకుంటున్నామని తెలియజేశారు. నేడు మన దేశంలో అధికారంలోకి వచ్చిన మోడీ నాడు కార్మికుల సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి తూట్లు పొడుస్తూ కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ 12 గంటలకు పొడిగిస్తూ కార్మికుల శ్రమ దోపిడీకి యాజమాన్యాలకు బార్ల డోర్లు తెరిచారన్నారు. దేశ సంపదను, ప్రజల శమశక్తిని కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టారని దుయ్యబట్టారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి ,జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం , జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, బోడభాగ్య పాల్గొన్నారు.

క్యామ మల్లేశంను అధిక మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-బొమ్మలరామారం

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం అధిక మెజారిటీతో గెలిపించాలని బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలగోని వెంకటేష్ గౌడ్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చే నాలుగు నెలలు గడుస్తున్న ప్రజా సంక్షేమం పట్టడం లేదని రోజు కరెంటు కోతలు ఎండిన పంట పొలాలు ఎండిపోయిన చెరువులు రైతులకు రైతు బీమా రైతుబంధు డబ్బులు రుణమాఫీ చేయని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని. ఈ పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి, బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పి మన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం ను అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్ పర్యటన వివరాలు

నేడు రామన్నపేట మండలంలోని 7:30గంటలకు నీర్నెంల, 8:30గంటలకు శోభనాద్రిపురం, 9:30గంటలకు తుమ్మలగూడెం, 10:30గంటలకు సిరిపురం, 11:30గంటలకు రామన్నపేటటౌన్‌లో పర్యటిస్తారు.

మధ్యాహ్నం 3గంటలకు జనంపల్లి, 4గంటలకు ఇస్కిళ్ల , 5గంటలకు కక్కిరేణి, 5:30గంటలకు ఎన్నారం, 6గంటలకు పల్లివాడ, 7గంటలకు మునిపంపుల, 8గంటలకు వెల్లంకిలో బహిరంగ సభ ఉంటుంది.

రూట్ ఇన్‌చార్జిగా కల్లూరి మల్లేశం
ఫోన్ నెం: 9912438221



ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్ గౌడ్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్, ఢిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, చిన్నం బాలరాజు, ఎమ్‌డి.ఖలీల్, పోలోజు శ్రీనివాస్‌చారి, బండ్ల శ్రీకాంత్, దోర్నాల నరేశ్, ఎట్టయ్య, రాము, శ్రీశైలం, రాకేశ్ పాల్గొన్నారు.

రాజపేట మీదుగా జేబీఎస్‌కు బస్సు ప్రారంభం

నవతెలంగాణ-రాజాపేట

సిద్ధిపేట నుండి కొమురవెల్లి, రాజాపేట మీదుగా ఈసీఐఎల్, జేబీఎస్ వరకు సిద్ధిపేట డిపో ఆర్టీసీ బస్సును ప్రారంభిస్తున్నట్లు ప్రజలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. శుక్రవారం సిద్ధిపేట డిపో నుండి ఉదయం 5: 30 గంటలకు బస్సు ప్రారంభమైన సందర్భంగా మాట్లాడారు. సిద్ధిపేట నుండి ఉదయం 5:30 బయలుదేరి వివిధ గ్రామాల కొమురవెల్లి,రాం సాగర్, నాగపూరి, రాజాపేట, తుర్కపల్లి మీదుగా కుషాయిగూడ, ఈసీఐఎల్, తార్నాక, సికింద్రాబాద్ స్టేషన్ జేబీఎస్ కు ఉదయం 10:00 చేరుకుంటుందని వివరించారు.తిరిగి సాయంత్రం 3 గంటలకు జేబీఎస్ నుంచి బయలుదేరి సికింద్రాబాద్ స్టేషన్, తార్నాక, ఈసీఐఎల్, కుషాయిగూడ, బొమ్మలరామారం, తుర్కపల్లి, రాజాపేట, సింగారం, నాగపురి, రాం సాగర్, కొమురవెల్లి, సిద్దిపేటకు రాత్రి 7:30 వరకు చేరుకుంటుందని పేర్కొన్నారు.

ప్రజల పక్షాన బీఆర్ఎస్

- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్

నవతెలంగాణ-భువనగిరి



బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుతుందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 27, 2021 నాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పుట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి బంగారు తెలంగాణ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసి తెలంగాణ రాష్ట్ర సమితి భారత రాష్ట్ర సమితిగా పరిణతి చెందినదన్నారు. ఎల్లప్పుడు ప్రజల పక్షాన నిలవాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మెన్‌డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ , రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ , మున్సిపల్ మాజీ చైర్మెన్ఎన్నబోయిన ఆంజనేయులు ,రాజేందర్‌రెడ్డి , చింతల కిష్టయ్య, పట్టణ మండల అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్, జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు గోమారు సుధాకర్ రెడ్డి, చెన్న మహేష్, అందే శంకర్, కాజా ఆజీముద్దీన్, నాయకులు ఇట్టబోయిన గోపాల్, కుశంగల రాజు, ఇక్బాల్ చౌదరి, అఫ్జల్ పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంట్ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి నీళ్లందిస్తా

- భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం



భువనగిరి పార్లమెంట్ అభివృద్ధే తన లక్ష్యమని, ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్‌లోని మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తనకు ఒక్క అవకాశం కల్పించాలని, ఎమ్మెల్యేలకు తోడుగా ఉండి కేంద్రం నుంచి రావలసిన నిధులు తీసుకొచ్చి నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తానని పిలుపునిచ్చారు. ఒక్కసారి ఆశీర్వదించి తనను గెలిపించాలని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగు, తాగునీరు అందిస్తానని చెప్పారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిని, మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన సామాన్య వ్యక్తినన్నారు. 20 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు పార్లమెంట్ నుండి పోటీ చేసే అవకాశం అధిష్టానం కల్పించిందని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్టానం సంచలన నిర్ణయం పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం తెలంగాణకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రజలంతా ఆశీర్వదించి గెలిపిస్తే.. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు.ఈ ర్యాలీలో ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మహిళా సంక్షేమ కార్పొరేషన్ శోభరాణి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు, నియోజకవర్గ కో ఆర్డినేటర్‌లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆరెగూడెం గ్రామానికి చెందిన ఉయ్యాల పున్నమ్మ (50) డీజిల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ కలహాలే ఆత్మహత్యానికి కారణమని స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని , మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

పెండింగ్ ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



పెండింగ్ ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తిచేయాలని భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణ కేంద్రంలో శనివారం రోడ్ షో నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సమస్యలే ప్రధాన ఎజెండాగా ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) పోటీ చేస్తుందన్నారు. భువనగిరి నియోజకవర్గంలో ప్రధానంగా ఉదయం సముద్రం ప్రాజెక్టు నిర్మాణ పనులు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, బస్వాపురం రిజర్వాయర్, ఎస్సారెస్పీ కెనాల్, దేవాదుల ఎత్తిపోతల కాలువల నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గంగానది శుద్ధి చేయడానికి నిధులను కేటాయించింది కానీ మూసీ నదిని శుద్ధి చేయడానికి ఏ మాత్రం నిధులు కేటాయించలేని చిత్తశుద్ధి లేని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. బీబీనగర్ లోని ఎయిమ్స్ కు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించక తెలంగాణ మీద వివక్ష చూపుతుందన్నారు. గతంలో పనిచేసిన పార్లమెంటు సభ్యులు కేంద్రం నుండి నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. నియోజకవర్గంపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న తనను గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ 10 ఏండ్ల పాలనలో లౌకిక , ప్రజాస్వామ్య విధానాలు దెబ్బతిన్నాయన్నారు .ఎలక్టరోల్ బాండ్స్ పేరుతో బీజేపీ 8 వేల కోట్ల రూపాయల అవినీతి చేసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ వాళ్లకు అమ్మి లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసిందని తెలిపారు. రాజ్యాంగాన్ని పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, ఆ పార్టీ నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య మల్లం మహేష్ ,ఆరూరి శ్రీనివాసులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, పావనగుండ్ల అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడుతున్న జహంగీర్ ను గెలిపించండి



భువనగిరిఅర్బన్...

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

చిన్నతనం నుండి ఉద్యమంలో అనేక నిర్బంధాలు ఎదుర్కొని ప్రజా సమస్యల పైన నిరంతరంగా పోరాటాలను నిర్వహిస్తున్న భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేఎస్ ఆశలత, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్ కోరారు. శనివారం పట్టణంలోని కుమ్మరివాడ, గాంధీనగర్ వార్డులలో సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల పైన అనేక భారాలు మోపారన్నారు. దేశంలో మహిళలపై దాడులు జరిపిన వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా పేక్షక పాత్ర బిజెపి వహించిందని వారు తెలిపారు. ప్రజా వ్యతిరేక పాలన కొనసాగించి బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడిన ప్రతి ఒక్కరిని భయభ్రాంతులకు గురిచేసిందన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా చట్టాలు చేస్తూ వారి ఇష్టారాజ్యంగా ప్రజాస్వామ్యాని కూని చేసి పాలన కొనసాగించారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించే కమ్యూనిస్టులను పార్లమెంట్ పంపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా నాయకులు సాయి శేషగిరిరావు, బందెల ఎల్లయ్య పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ కు ఒక్క అవకాశం ఇవ్వండి
రాష్ట్ర కమిటీ సభ్యులు -నారి ఐలయ్య



వలిగొండరూరల్...

వలిగొండరూరల్: మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలుపును కోరుతూ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్న జహంగీర్‌కు ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలని కోరారు. భువనగిరి పార్లమెంట్ ఏర్పడిన తర్వాత రెండుసార్లు కాంగ్రెస్,ఒకసారి బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయకుండా వాళ్ల పదవులను, స్వంత వ్యాపారాలను పెంచుకునేందుకు ప్రయత్నించారన్నారు. ఈ ప్రాంతంలో రైతాంగానికి సాగునీరు అందించే బునాది గాని కాలువను పూర్తి చేయలేక పోయారని విమర్శించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో జహంగీర్ యొక్క సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే రైతాంగ సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తారని తెలిపారు. బునాది గాని కాలువను పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి మూసి మురుగునీరు కాకుండా గోదావరి జలాలను సాగునీరుగా అందిస్తారని తెలిపారు. ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి ఈ ఎన్నికల్లో జహంగీర్ ను ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,జిల్లా నాయకులు మామిడి వెంకట్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ మొగిలిపాక గోపాల్,దొడ్డి భిక్షపతి, శాఖ కార్యదర్శి గుండెపురి నరసింహ, సీనియర్ నాయకులు జక్కా రాఘవరెడ్డి, మొగిలి పాక జహంగీర్, ఎస్ఎఫ్ఐ నాయకులు వేముల జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్ : చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో భువనగిరి పార్లమెంట్ సిపిఐఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగీర్ ను గెలిపించాలని శనివారం ఇంటింటి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. పేద ప్రజల పక్షాన పోరాడే నాయకుడు భువనగిరి పార్లమెంట్ సిపిఐఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తును చూపుతూ ఓట్లను అడిగారు. గ్రామంలో ఇంటింటి తిరుగుతూ కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీ లతో మాట్లాడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మరలా మోసం చేసేందుకు ఉచిత హామీలు ఇస్తున్నారని చౌటుప్పల్ మండల సిపిఐఎం కార్యదర్శి గంగాదేవి సైదులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ నాయకులు రాగిరీ



చౌటుప్పల్‌రూరల్...

కిష్టయ్య,బోదాసు వెంకటేష్,పల్లె మధు కృష్ణపల్లె శివకుమార్,దొడ్డి లింగస్వామి,మాదగోని మారయ్య,బోదాసు నరేష్,కె.వి.రెడ్డి సత్యనారాయణ రెడ్డి,రాధాకృష్ణ ,బందం శ్రీనివాస్,నరేష్,టీఎస్ కళ్యాణ్,వీరబాబు, తిరుపతి రావు,ఎడ్ల నరసింహ,పాలమాకుల రాకేష్ ,తలాటి రాజు,పల్లె అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని పుల్లాయగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వేముల బిక్షం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ పరిధిలోని విద్య,



ఆత్మకూరు(ఎం)..

వైద్యం, సాగు, తాగు, కార్మిక , నిరుద్యోగ తదితర సమస్యలపై అనేక పోరాటాలు చేసి, పోరాటాలే ఊపిరిగా విద్యార్థి ఉద్యమం నుండి యువజన, ప్రజా సమస్యలపై యాదాద్రి జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి ఇండ్ల స్థలాల పోరాటాలను నిర్మించి విజయాలను సాధించిన భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు భాష బోయిన బుగ్గయ్య బత్తిని లింగయ్య బత్తిని స్వామి చంద్రయ్య ఉడుతల యాకమ్మ అండాలు బత్తిని పూలమ్మ రామ నరసయ్య జయమ్మ వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం ఆలేరు పట్టణంలోని జంగాల కాలనీ, ఆదర్శనగర్‌తో పాటు, పలు కాలనీలలో ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇక్బాల్ మాట్లాడుతూ ఆలేరు పట్టణంల సీపీఐ(ఎం) అభ్యర్థికి ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు అపూర్వ స్పందన వస్తుందని, ప్రజలు స్వచ్ఛందంగా పేదలు, కార్మికుల



భూదాన్ పోచంపల్లి..

కోసం పని చేసే కమ్యూనిస్టు పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ ,డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, డివైఎఫ్ఐ నాయకులు వర్ధేమాన్ విప్లవ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలంటే బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణుఅన్నారు శనివారం భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ నీ గెలిపించాలని పోచంపల్లి మండల పరిధిలోని ధర్మారెడ్డి పల్లి ,వంకమామిడి ,దంతురు, జిబ్లక్ పల్లి ,దోతిగూడెం ,అంతమ్మ గూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ధర్మారెడ్డి



సంస్థాన్ నారాయణపురం.

పల్లిలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుకొని మాట్లాడారు. ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడంలో సీపీఐ(ఎం) కీలక పాత్ర పోషించిందన్నారు. నేడు ఈ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందన్నారు .కూలీల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ సీపీఐ(ఎం) అని అన్నారు. పార్లమెంటులో వామపక్ష పార్టీల అభ్యర్థుల ప్రాతినిధ్యం ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోటా రామచంద్రారెడ్డి మంచాల మధు మండల కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి శాఖ కార్యదర్శి మల్లారెడ్డి పద్మా రెడ్డి నాయకులు లక్ష్మయ్య జగన్ వీరారెడ్డి పాండు ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఓజ్జ రామారావు పార్టీ నాయకులు నరేంద్ర ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జాంగిర్ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీనివాసచారి కోరారు .శనివారం మండలంలోని శేరిగూడెం గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జహంగీర్ సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరుతూ జీపుజాత ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల పని ప్రదేశానికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖా కార్యదర్శి గుంటో జు సుధర్శనచారి,పిఎస్ఎం రాష్ట్ర కమిటి సభ్యులు బూర్గుల ప్రభాకర్, గోపాల్,గోపి,నాగరాజు,సైదులు, పర్వీన్,జ్యోతి,బిట్టు,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

28న జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ విద్యాలయ సంస్థ పరీక్షలు

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 28 ఆదివారం ఉదయం 10 గంటలకు మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కొరకు పరీక్షలు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ విద్యాలయ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వేంకటేశ్వర రెడ్డి , ఏసీజీఈ కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కొరకై 921 మంది విద్యార్థులు, బిసి ఎస్సీ ఎస్టీ గురుకుల విద్యాసంస్థ ఆధ్వర్యంలో పనిచేయుచున్న డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరంలోకి అడ్మిషన్ల కోసం 296 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్ష లు భువనగిరి జిల్లా కేంద్రంలోని ఐదు కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్ష ప్యాడ్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను తెచ్చుకోవాలని పేర్కొన్నారు.

వరిగడ్డిని తగుల పెట్టకుండా ఎరువుగా మార్చుకోండి

- మండల వ్యవసాయ అధికారి పద్మజ

నవతెలంగాణ-రామన్నపేట



యాసంగి వరి కోతలు ముగిసిపోయినవి పొలంలో మిగిలి ఉన్న వరిగడ్డిని, గడ్డి కోయలను తగలబెట్టకుండా మంచి సేంద్రియ ఎరువును తయారు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి పద్మజ మండల రైతులకు సూచించారు. మండలంలోని లక్ష్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించి అనంతరం మాట్లాడుతూ వరిగడ్డిని తగలపెట్టడం ద్వారా కాలుష్యం పెరిగిపోతుందని, పొలాలలో ట్రాన్స్‌ఫార్మర్స్, విద్యుత్ మోటార్స్ ఉంటాయి కాబట్టి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందన్నారు. వరి గడ్డిని తగుల పెట్టకుండా యూరియాతో మెత్తగా మాగబెట్టి ఎరువుగా వాడుకోవచ్చుఅన్నారు. పొలంలో కలియదున్నితే నేల సారం పెరుగుతుందన్నారు. దీనివలన దీర్ఘకాలంలో నేలలో సేంద్రియ కర్బనం14-27శాతం పెరుగుతుందని, జింక్, కాపర్, ఇనుము, మాంగనీస్ పోషకాల లభ్యత పెరుగు తుందన్నారు. అలాగే ఈ గడ్డిని అంతా ఒక గొయ్యిలాగా తీసి అందులో వేసి కొంచం పేడ, పశువుల మూత్రం, ఎండిన ఆకులు ఏవి ఉన్నవో అవి వేసి మాగబెట్టే మంచి ఎరువు తయారవుతుందన్నారు. వానపాములను కూడా వేస్తే వానపాముల ఎరువు తయారవుతుందని, పొలంలో మిగిలిన కొయ్యలు, గడ్డి పూర్తిగా మాగడానికి ఎకరానికి సూపర్ 1 కిలో, దొడ్డు యూరియ (వేపపిండి కలిపిన యూరియా) 5 కిలోలు మరియు 1కిలో పొటాష్ ను వెదజలి నీరు కట్టి ఉంచినట్లయితే బాగా మాగుతుందని, ఆ తర్వాత భూమిలో కలియ దున్నాలన్నారు. ఇలా చేయడం వలన భూభౌతిక పరిస్థితులు మెరుగుపడి తేమ నిలుపుకొనే శక్తి పెరగడమే కాకుండా చౌడును తగ్గించి మేలు చేసే సూక్ష్మ జీవులు క్రియ శీలమవుతాయని ఆమె తెలిపారు ఈ విధానాన్ని పాటించాలని రైతాంగానికి సూచించారు. మరింత సమాచారం కోసం స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆమె సూచించారు.

ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగేలా చూడాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

లోకసభ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసి పోలింగ్ శాతం పెరిగేలా చూడాలని లోకసభ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి అన్నారు. శనివారం నల్గొండ పార్లమెంటు పరిధిలోని వివిధ మండలాలలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. కేషరాజుపల్లి, తిప్పర్తి, మాడుగుల పల్లి, కుక్కడం, వేములపల్లి తదితర మండలాలు, గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి కనీస సౌకర్యాలను ఇతర అంశాలను పరిశీలించారు. అనంతరం లోకసభ ఎన్నికల పంపిణీ రిజిస్ట్రేషన్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూము తనిఖీ చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల సందర్శన సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకసభ ఎన్నికల సందర్భంగా ఎక్కువ పోలింగ్ అయ్యేవిధంగా చూడాలని ,ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ చిట్టీలను పంపిణీ చేయాలని, అదే సమయంలో పోలింగ్ తేదీని సైతం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ హరిబాబు, ఆయా మండలాల తహసిల్దార్లు ఉన్నారు.

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-శాలిగౌరారం



బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఆ పార్టీ మండల కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు అయితగోని వెంకన్న గౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మామిడి సర్వయ్య, కట్ట వెంకటరెడ్డి, చంద్రమౌళి, దుబ్బ వెంకన్న, దాసరి నతానియల్, చీవుట సైదులు, శేఖర్ బాబు, గంట శంకర్, దాసరి వెంకన్న, మహేశ్వరం వెంకన్న, పాక యాదయ్య, బోడ నరసయ్య, అంకర్ల పున్నమినాగు, వేముల మనోజ్, గుండ్ల రవి, బట్ట వీరబాబు, నారగోని వీరయ్య, రాపాక రాజు, చిర్రబోయిన శ్రీనివాస్, నోముల శీను, ఓగోటి శీను, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ కాంగ్రెస్ లో హై డ్రామా..!

- ముని్సపల్ చైర్మెన్, కౌన్సిలర్లు కాంగ్రెస్ లో చేరిక
- వ్యతిరేకించిన ఎమ్మెల్యే, డీసీసీ,పట్టణ నాయకులు
- ఉదయం చేరిక... మధ్యాహ్నం బ్రేక్
- గోడ దూకే నాయకులపై వెలువడిన ఫ్లెక్సీలు
- చెప్పుల దండాలు, పెడలు కొట్టి నిరసన



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీలో హై డ్రామా నెలకొంది. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ నాగలక్ష్మి, మెరుగు రోశయ్య తో పాటు మరో 11 మంది కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు మొత్తం 28 మంది హైదరాబాద్‌లో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్సి సమక్షంలో శనివారం ఉదయం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో రాగానే స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చినప్పుడు నుంచి భార్గవ్ అతని అనుచరులు కాంగ్రెస్లో చేరినందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుండగా కాంగ్రెస్ పట్టణ కమిటీతోపాటు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇప్పుడు వారు పార్టీ లో చేరడంతో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.మీకు తెలియకుండా వారు పార్టీలో ఎలా చేరారని ప్రశ్నించారు. ఇదే విషయంపై స్థానిక (రాజీవ్ భవన్) కాంగ్రెస్ పార్టీలో నాయకులందరూ సమావేశమై చర్చించారు. భార్గవ్ అతని అనుచరుల చేరికను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, తమ అనుమతి లేకుండా ఎలా పార్టీలో చేర్చుకుంటారని జిల్లా మంత్రులతో పాటు అధిష్టానానికి ఫోన్‌లో ప్రశ్నించారు. వారి చేరికను వ్యతిరేకిస్తున్నామని



వెంటనే చేరికను రద్దు చేయాలని పట్టుబట్టారు. దీంతో తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ లెటర్‌ప్యాడ్‌పై భార్గవ్ అతని అనుచరుల చేరికను నిలిపివేస్తూ జిల్లా కాంగ్రెస్



నాయకులు ఎమ్మెల్యేతో చర్చించాక తదుపరి చర్యలు తీసుకుంటామని అప్పటివరకు వారి చేరకను తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. ఇదే విషయాన్ని విలేకరుల సమావేశంలో అధ్యక్షులు శంకర్‌నాయక్ వెల్లడించారు. అధిష్టానం సూచన మేరకు వారి చేరిక చెల్లదంటూ ప్రకటించారు. ఈ తతంగామంతా శనివారం హైడ్రామాగా మారింది. దీంతో ఉదయం చేరిక మధ్యాహ్నం బ్రేక్ పడడంతో భార్గవ్ వర్గం ఎలా స్పందిస్తుందని ప్రజల్లో చర్చ నెలకొంది.

గోడ దూకే నాయకుల పై వెలిసిన ఫ్లెక్సీలు..

చెప్పుల దండలు, పేడ కొట్టి నిరసనలు

అధికారం ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలో గోడ దూకే నాయకులరా ఖబడ్దార్ అంటూ గోడ దూకే కార్టూన్లతో శనివారం ఫ్లెక్సీలు వెలిశాయి. పట్టణంలోని ప్రధాన రహదారి సాగర్ రోడ్డు వెంట తో పాటు ఆయా ప్రధాన కూడలిలో ఫ్లెక్సీలు దర్శనమిచ్చాయి. పట్టణ వ్యాప్తంగా సుమారు 60 ఫ్లెక్సీలు కనిపించాయి.ఆ ఫ్లెక్సీలకు కాంగ్రెస్ నాయకులు చెప్పులు దండలు వేసి నిరసన తెలిపారు. మరి కొన్ని చోట్ల మహిళలు ఆ ఫ్లెక్సీలో ఉన్న ఫొటోలకు పేడలు కొట్టి తమ నిరసన వ్యక్తం చేశారు.సిగ్గు లేకుండా వద్దంటూన్నా కూడా అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో చేరే నాయకులకు బుద్ధి చెప్తామని నినాదాలు చేశారు. దీంతో అన్నీ పార్టీలోను ఇదే చర్చ కొనసాగింది.

మేడేను ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-కట్టంగూర్



ప్రపంచ కార్మిక పోరాట దినోత్సవం 138వ మేడే వారోత్సవాలను కార్మికులు వాడవాడలా ఎర్రజెండాలను ఎగురవేసి ఘనంగా జరపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మి నారాయణ పిలుపునిచ్చారు. శనివారం ఆ సంఘం మేడే సన్నాహక సమావేశం ప్రయివేటు పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను విభజించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే కుట్రకు వడిగట్టిందన్నారు. 8 గంటలకు బదులు 12 గంటలు పనిచేసే విధానాన్ని తీసుకువచ్చి కార్పొరేట్, బహుళజాతి సంస్థలకు అనుగుణంగా వ్యవహరిస్తోందని తెలిపారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతులను మోసం చేశాడన్నారు. కార్మిక వర్గం ఇటువంటి విభజన విధానాలను తిప్పికొట్టాలనిబీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోటర్ రంగ కార్మికులకు ఇచ్చిన హామీల మేరకు నెలకు 15వేలు హార్దిక సహాయం అందించి ఆదుకోవాలన్నారు. మేడే వారోత్సవాలు వాడవాడలా జరపాలని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం సిఐటియు మండల కన్వీనింగ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్ గా పొడిచేటి సులోచన,కో కన్వీనర్ గా గుడుగుంట్ల రామకృష్ణ,కట్ట బక్కయ్య లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, రామకృష్ణ, తవిటి వెంకటమ్మా, సులోచన,కంకణాల శోభ రాణి, గద్దపాటి ఇస్తారి,యర్కల శ్రీను,పొడిచేటి లింగరాజు, సలీం,చింత ముత్యాలు, కత్తుల రామలింగయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ :మేడేను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వండిపాక వెంకటేశ్వర్లు కోరారు. శనివారం స్థానిక నర రాఘవరెడ్డి భవనంలో ఆ సంఘం పట్టణ కమిటీ విస్తృత సమావేశం తాడ్వాయి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మే డే స్ఫూర్తితో పెట్టుబడుదారులు పాలకవర్గాల దోపిడీ అంచవేత్తలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న హక్కులు కాపాడుకోవాలన్నారు. వర్గ ఐక్యత సాధించడం కోసం మేడే జెండాలను వాడవాడలా ఎగురవేయలని కోరారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు సూరారపు వీరయ్య, మల్సూర్, బి కృష్ణ, యూసుఫ్, లింగయ్య, గట్టయ్య, యాదగిరి, రవి, నాగార్జున, బి సైదులు పాల్గొన్నారు.



చౌటుప్పల్:ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహించాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి. పాషా పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సీఐటీయు మండల, మున్సిపల్ జనరల్‌బాడీ సమావేశం ఆదిమూలం నందీశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి పాషా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికవర్గంపై అనేక భారాలు మోపుతూ కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువస్తుందన్నారు. కార్మికుల పని గంటలు పెంచి, సంఘం పెట్టుకునే హక్కును కాలరాస్తుందన్నారు. విపరీతంగా ధరలు పెంచి పేదలపై అనేక భారాలు మోపిందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బత్తుల దాసు, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, కలకుంట్ల శివకుమార్, నెల్లికంటి నర్సింహ, గుండ్ల మహేశ్, బోయ యాదయ్య, వెంకటేశం, రాములు, నర్సింహ, రమేశ్, రాజు పాల్గొన్నారు.

తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా అవతరించింది

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా అవతరించి యావత్ దేశాన్ని తనవైపు చూసేలా చేసిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక పార్టీ ఆఫీసులో జెండాని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు.ప్రత్యేక రాష్ట్ర సాధనేధ్యేయంగా 23 ఏండ్ల కింద జలదృశ్యంలో పురుడు పోసుకున్న బీఆర్ఎస్ 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని కొనియాడారు.తొమ్మిదిన్నరేండ్ల అధికారంలో కొనసాగిందని పేర్కొన్నారు. అసమాన వ్యూహ చతురత, అద్వితీయ కార్యదీక్షగల కేసీఆర్ చేతిలో బీఆర్ఎస్ పదిలంగా పదునెక్కి ముందుకు సాగుతుందన్నారు.2001 ఏప్రిల్ 27న జలదృశ్యంలో ఎగురవేసిన గులాబీ జెండా 23 ఏండ్లు పూర్తిచేసుకొని 24వ ఏట అడుగు పెడుతుందని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో తమకు ఎదురేలేదని చెప్పుకునే కాంగ్రెస్ పరాజయ భారాలతో బిక్కచచ్చిపోయిన వేళ 2004 లో బీఆర్ఎస్‌తో పెట్టుకున్న పొత్తే ఆ పార్టీకి ప్రాణం పోసిందని వివరించారు. 2009 డిసెంబర్ 9 ప్రకటనకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి బీఆర్ఎస్ కృషితో పాటు కేసీఆర్ స్థిర నిర్ణయాలు కారణమయ్యాయని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.యస్



ఉమ్మడి నల్గొండ జిల్లాలో విజయం సాధించడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు జీడి భిక్షం, నెమ్మాది భిక్షం, సత్యనారాయణ, బాల సైదులు, ఉప్పలఆనంద్,సల్మా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌కు చెందిన 100 కుటుంబాలు శనివారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే బాలు నాయక్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలను విడి ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. రేపు జరగబోయేటటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, మాడుగుల యాదగిరి, జగన్ నాయక్, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, భీమ్ సింగ్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మంగ్యా నాయక్, ఏ కుల సురేష్, పందుల వెంకటయ్య, సుధాకర్, ముచ్చర్ల రాజయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వరి కొయ్యలకు నిప్పు పెట్టడం అనర్థం



- ఆర్డీఓ సూర్యనారాయణ

నవతెలంగాణ-మునగాల

వేసవికాలంలో వరి కొయ్యలకు నిప్పు పెట్టడం అనేక అనర్థాలకు దారితీస్తుందని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు.శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంట పొలాల్లో మంటలు, హరితహారంకు రక్షణ చర్యలపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలను పొలాల్లోనే కలియ దున్నడం వలన ఎన్నో ఉపయోగాలున్నాయని చెప్పారు.కొయ్యని భూమిలో దున్నితే సేంద్రియ ఎరువు గా మారి ఐదు నుంచి పది శాతం పంట దిగుబడి పెరుగుతుందని చెప్పారు. కొయ్యలపై సూపర్‌ఫాస్ఫేట్ చల్లి దున్నితే రెండు మూడు వారాల్లో మురిగి పోషకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి బాణోత్ అనిల్ కుమార్ మాట్లాడుతూ వరి కొయ్య మొదళ్ళలో నత్రజని భాస్వరం పొటాషియంతో పంటలకు మేలు చేసే సూక్ష్మ జీవులుంటాయని గుర్తుచేశారు.వరి కొయ్యలను కాల్చితే దిగుబడులు తగ్గడంతో పాటు పంట భూములు కోతకు గురౌతాయని తెలిపారు. నేలపై వున్నసారం కొట్టుకుపోతుందని, పశువులకు గడ్డి కొరత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.భూమిలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని జింక్, మాంగనీస్,ఇనుము,కాల్షియం లాంటివి పంటలకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు.కొయ్యలు కుళ్ళటం వలన పంటలకు ఎరువుగా మారుతుందన్నారు. రైతాంగం వరి కొయ్యలకు నిప్పు పెట్టె చర్యలకు పాల్పడవద్దని సూచించారు.అంతకు ముందు బరాఖత్‌గూడెం గ్రామ పంచాయతీలో కూడా రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు,ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాల్,వ్యవసాయ అధికారి బాణోత్ అనిల్ కుమార్, ఎంపీఓ భూపాల్‌రెడ్డి,ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈఓ ఉప్పయ్య పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నాంపల్లి



పేదల గుర్తు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలని అధ్యయనం చేస్తూ పోరాటాల వైపు నడిచే ఎర్రజెండా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు.శనివారం నాంపల్లి మండలం కేతెపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ సర్కార్ ప్రజలపై నిత్యావసర ధరలు పెంచి దగా చేస్తూ మళ్ళీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కోటీశ్వరులు శతకోటీశ్వరులకు ప్రజాసంపదను దోచిపెట్టిందన్నారు.మత రాజకీయాలు చేస్తూ ఈ దేశాన్ని మరోసారి మోసం చేయాలని చూస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా మహిళలు మేధావులు మేల్కొని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజలపై ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కేతెపల్లి శాఖ కార్యదర్శి పల్లెటి వెంకటయ్య, ఈశ్వరయ్య, నరేష్, యాదయ్య, ఎల్లయ్య యాదమ్మ అలివేలు, కొండమ్మ పాల్గొన్నారు.

దశ దినకర్మలో మాజీమంత్రి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి సంధినేని జనార్దన్ రావు దశదినకర్మలో మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ జగదీశ్వర్ రెడ్డి శనివారం జిల్లా కేంద్రంలో పాల్గొన్నారు. సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, శాసన మండల సభ్యులు ఎంసీ కోటిరెడ్డి,నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహ రెడ్డి,రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మెన్ కటికం సత్తయ్య గౌడ్, రామచంద్రనాయక్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ చీర పంకజ్ యాదవ్, మాలె శరణ్యరెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, సింగం రామ్మోహన్, వంగాల సహదేవరెడ్డి బకరం వెంకన్న,పార్టీ అధ్యక్షులు, భువనగిరి దేవేందర్ దేప వెంకట్ రెడ్డి అయిత గోని యాదయ్యతదితరులు ఉన్నారు.

హామీలు నెరవేర్చని కాంగ్రెస్

- బీఆర్ఎస్ అభ్యర్థి క్యాం మల్లేశం గెలిపించండి
- చింతల వెంకటేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలు 420 హామీల నుండి ప్రజలు ఓట్లు వేశారని కానీ ఆ హామీలు నెరవేరలేదని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్షేమ మల్లేశం గెలిపించాలని క్యామా మల్లేష్ గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. భువనగిరి పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని సంక్షేమ పథకాలు మన ప్రియతమ బీఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేశారని తెలిపారు. నాలుగు నెలల కిందట జరిగిన ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గారెంటీలు పథకాలను 420 హామీల నమ్మి ప్రజలు ఓట్లు వేయడంతో 1.87శాతం తేడాతో ముఖ్యమంత్రి అయ్యారన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి ఒక బీసీ సామాజిక వర్గం చెందిన నాయకుడని ప్రజలందరూ కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నాయకత్వంలో నల్లగొండ, భువనగిరి రెండు పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ క్యామ మల్లేష్ ని గెలిపించాలని కోరారు.

మనువాద ఫాసిస్టు బీజేపీని ఓడిద్దాం

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



మనువాద బీజేపీని ఓడించి ప్రజాస్వామాన్ని పరిరక్షించుకోవాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ సలహాదారులు బట్టు రామచంద్రయ్య, జిల్లా కన్వీనర్ కాశపాక మహేష్ అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని ఎస్ వి హోటల్లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 28న హైదరాబాద్‌లో టీపీఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్వహిస్తున్న ప్రజాస్వామ్య పరిరక్షణకై జరుగుతున్న సదస్సును జయప్రదం చేయాలని కరపత్రవిడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ఇచ్చిన హామీలను యాదిమర్చి దేశాన్ని తీవ్ర సంక్షోభం వైపు తీసుకుపోయిందని అని అన్నారు. ప్రజలు, బుద్ధిజీవులు, ప్రజాస్వామిక వాదులు, దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కావాలి యాదయ్య, రాసాల బాలస్వామి, నంగునూరి రాజు, పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీని ఓడించండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పిలుపు

భువనగిరి:కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం ఆవరణలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముద్రించిన 138వ మే-డే గోడపత్రికలను ఏఐటీయూసీ నాయకులతో కలిసి గోద శ్రీరాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండి ఇమ్రాన్, నాయకులు గనబోయిన వెంకటేష్, గోపగాని రాజు, సోమన సబిత, సామల శోభన్ బాబు, దాసరి లక్ష్మయ్య, పుట్ట రమేష్, పల్లె శ్రీనివాస్ ముదిగొండ బసవయ్య, పాపగల్ల శంకరయ్య, చింతల మల్లేష్ పాల్గొన్నారు.

ఎక్కువ పోలింగ్ అయ్యే విధంగా చూడాలి

- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అబ్జర్వర్

నవతెలంగాణ -మిర్యాలగూడ



లోకసభ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొని ఎక్కువ పోలింగ్ అయ్యేవిధంగా చూడాలని లోకసభ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ ర్రావు సూర్యవంశి అన్నారు. శనివారం ఆయన నల్గొండ పార్లమెంటు పరిధిలోని వివిధ మండలాలలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. మాడుగుల పల్లి, కుక్కడం, వేములపల్లి, దామరచర్ల మండలంలోని రాళ్ల వాగు తండాలో, గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి కనీస సౌకర్యాలను ,ఇతర అంశాలను పరిశీలించారు. అనంతరం మిర్యాలగూడలోని లోకసభ ఎన్నికల పంపిణీ రిజిస్ట్రేషన్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూము, డిఆర్సి ని తనిఖీ చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల సందర్శన సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకసభ ఎన్నికల సందర్భంగా ఎక్కువ పోలింగ్ అయ్యేవిధంగా చూడాలని ,ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ చిట్టీలను పంపిణీ చేయాలని, అదే సమయంలో పోలింగ్ తేదీని సైతం తెలియజేయాలని సూచించారు. ఆర్డిఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ హరిబాబు ,ఆయా మండలాల తహసిల్దార్లు ఉన్నారు.

యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-మర్రిగూడ

ఆన్లైన్ లోన్లకు అలవాటు పడి అప్పులు చేసి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం రాత్రి మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై కే.రంగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన కోడిచెర్ల శేఖర్ మండల కేంద్రంలో హెయిర్ సెలూన్ నడుపుతూ కుటుంబ జీవనం సాగిస్తున్నాడు.ఆయనకు ఇద్దరు కుమారులు అందులో పెద్ద కుమారుడైన కోడిచెర్ల అభిరామ్ వయస్సు (21) మాల్ భారతి కాలేజీలో డిగ్రీ ఫైనల్ చదువుతున్నాడు. ఇటీవల ఆన్లైన్ అప్పులకు అలవాటు పడి అప్పులు చేయడంతో అవి తీర్చలేక శుక్రవారం రాత్రి 9 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు చీరతో ఉరేసుకుని మృతి చెందాడు.అభిరామ్ ఆన్లైన్ అప్పులకు అలవాటు పడి, అవి తీర్చలేక ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అభిరామ్ తండ్రి కోడిచెర్ల శేఖర్ శనివారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కే. రంగారెడ్డి తెలిపారు.

29న రవీంద్రభారతిలో పుస్తకావిష్కరణల సభ

నవతెలంగాణ -చండూరు

చండూరు సాహితీ మేఖల సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 29 సోమవారం సాయంత్రం 5 గంటలకు రవీంద్ర భారతి హైదరాబాదులో సాహితీ మేఖల పలు పుస్తకాల ఆవిష్కరణ సభ ఏర్పాటు చేసిందని సంస్థ ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య తెలిపారు. సంస్థ సభ్యులైన సుందర దేశికులు రచించిన సుందరారామం అనే పద్యగేయకావ్యం, వరదదేశికులు రచించిన శ్రీకృష్ణ మృతం, వరదానందలహరి పుస్తకాల ఆవిష్కరణ మహోత్సవం జరుగుతుందని తెలిపారు. ఆహ్వాన పత్రికలను శనివారం ఆయన వ్యవహర్త మంచుకొండ చిన్న బిక్షమయ్య, సభ్యులు సుధీర్ బాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తెలుగు భాష తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | ఏప్రిల్ 28. 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ కార్యకర్త రాపోలు శ్రీనివాస్ మృతి



నవతెలంగాణ-రామన్నపేట

తన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త రాపోలు శ్రీనివాస్ వడదెబ్బతో మృతి చెందారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంత్యక్రియ నిమిత్తం 20000 రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, నాయకులు గోదాస్ పృథ్వీరాజ్, ఎంపిటిసి మొహమ్మద్ రేహాన్, జెల్ల వెంకటేశం, మొహమ్మద్ అక్రం, సాల్వేర్ లింగం, సేవాదళ్ నియోజకవర్గ ఇంచార్జ్ మోటి రమేష్, కొమ్ము శేఖర్, రాపోలు బలరాం, సబ్బు రాజు, అల్లం ధర్మానందం తదితరులు పాల్గొన్నారు.

ముత్తయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన మంగినపల్లి ముత్తయ్య అకాల మరణం చెందారు శనివారం ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు పరామర్శించిన వారిలో ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న, మాజీ సర్పంచ్ వెంకటేశం, మాజీ ఎంపిటిసి గోనె నరసింహారావు, రాపోలు ఉపేందర్, ఆలకుంట్ల యాదగిరి,మంగలి పెల్లి నాగయ్య, మంగళపల్లి శంకర్, వడ్డే బోయిన శంకర్, గంగుల సతీష్, కుర్ర వీరయ్య, గొడ్డేటి అడిమయ, వడ్డే పోయిన అంజయ్య, వడ్డే పోయిన సైదులు ఉన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో అందని ఉపాధి హామీచట్టం

- పనులు జరిగే చోట కనీస సౌకర్యాలు నిల్
- ఉపాధిపనుల పర్యవేక్షణ మరిచిన ఉపాధి హామీ సిబ్బంది
- దుర్భర జీవితాన్ని గడుపుతున్న ఉపాధికూలీలు
- ఉపాధి కూలీల వెతలపై



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

కూలీల వలసల నివారణ కోసం గత యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ చట్టం రోజురోజుకు నిర్వీర్యం అవుతుంది. ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాల్సి ఉండగా మండలంలో ఉపాధి హామీ అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ కారణంగా ఉపాధి హామీ పథకం అభాస పాలు అవుతుంది. కరువు లో కూలీల వలసల నివారణ కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ దాని ఫలాలు కూలీలకు అందడం లేదు.ఉపాధి హామీ కూలీలకు రూ.300 వేతనంగాకేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచగా మండల, గ్రామస్థాయిలో పనిచేసే ఎంపీడీవో, ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్ల నిర్లక్ష్యం వలన ఉపాధి పనులు అందరికీ అందని ద్రాక్షల మిగిలాయి.

జిల్లాలో ముఖ్యంగా వెనుకబడిన ఆత్మకూర్ఎస్ మండలంలోని 31 గ్రామపంచా యతీలలో ఉపాధి హామీ పథకం అమలులో అనేక లోటుపాట్లు జరుగుతున్నాయి.గత సంవత్సరం మండల వ్యాప్తంగా 14907 మంది కూలీలు ఉన్నారు. ప్రస్తుతం 7183 మం ది మాత్రమే ఉపాధి హామీ ద్వారా పని కల్పిస్తున్నారు. అంటే మనం అర్థం చేసుకోవచ్చు ఈ మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ అమలు తేరు తెన్నులు గతేడాది కేవలం మండలంలో 156 మంది మాత్రమే వంద రోజులు పని సద్వినియోగం చేసుకున్నారంటే కూలీల పట్ల అధికారులకు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుంది. ఉపాధి హామీ మండల అధికారుల నిర్లక్ష్యంతో పనులు కల్పించడం లేదని మండలంలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందరికీ పనులు కల్పించకుండా కొంతమందికి మాత్రమే కనిపిస్తున్నారని కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సరైన వర్షాలు లేక పంటలు పండక రైతులు బాధలు పడుతుంటే కనీసం ఉపాధి హామీ పనులకు వెళ్లి పనులు చేసుకొని పొట్ట నింపుకుందామనుకుంటే కూలీలకు పనులు కల్పించడంలో ఉపాధి హామీ మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వేసవి దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం 253 గా ఉపాధి కూలీ తాజాగా 300 రూపాయలు పెంచినప్పటికీ కూలీలకు సిబ్బంది అవగాహన కల్పించకపోవడంతో కూలీలకు కనీస కూలి గిట్టుబాటు కావడం లేదు . కూలీలందరికీ పనులు కల్పించకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు వారికి నచ్చిన వారికి మాత్రమే ఉపాధి హామీ పనులను కనిపిస్తున్నారని కూలీలు ఆరోపణ చేస్తున్నారు. ఉపాధి హామీ పనులు ప్రారంభమైన చోట ఎక్కడ కూడా కనీస సౌకర్యాలు మంచినీరు,టెంట్లు, మెడికల్ కిట్లు, పనిముట్లువంటి ఇతర ఏ రకమైన సౌకర్యాలు లేకుండా పూర్తిస్థాయిలో ఎండలోనే కూలీలు పనిచేయడంతో మండలంలో వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలకు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ మండలాధికారులు వారికి కనీస సౌకర్యాలు కల్పించక పోవడం గమనహర్హం. మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో అందరికీ ఉపాధి కల్పించకుండా గ్రామాల్లో ఉంటే సీనియర్ మేటు ఫీల్డ్ అసిస్టెంట్లు అనుకూలమైన వ్యక్తులకు మాత్రమే పనులను కల్పిస్తున్నారని వివిధ గ్రామాల్లో కూలీలు ఆరోపిస్తున్నారు.

ఉపాధి హామీ పనుల పర్యవేక్షణజాడేది

ఉపాధి హామీ పనులను ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలోఎంపీడీవో, ఏపీవో రెగ్యులర్గా గ్రామాలలో పర్యటించి పనులను పర్యవేక్షణ చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా మండల ఎంపీడీవో, ఏపీవో వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఉపాధి హామీ పనులను పర్యవేక్షణ చేసినందుకు ఎంపీడీవో కు ప్రభుత్వం ప్రతి నెల వారికి పారితోషకం అందజేస్తున్న పర్యవేక్షణ చేయకపోవడం గమనార్హం.ఉపాధి హామీ అదనపు అధికారిగా ఉన్న ఏపీవో ఉన్నప్పటికీ ఆయన పర్యవేక్షణ అంతంత మాత్రంగానే ఉన్నది. దీని మూలంగా మండలంలో ఎక్కువమందికి ఉపాధి పనులు కల్పించలేకపోతున్నారు.

ఉపాధి కూలీలకు వంద రోజులు పని కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి- మట్టిపల్లిసైదులు



ఉపాధి హామీ చట్టం ప్రకారం ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలి.ఆత్మకూర్ఎస్ మండలంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగా ఉపాధి హామీ పనులు సక్రమంగా జరగడం లేదు. దీంతో కూలీలు పనులు లేక దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి హామీని పర్యవేక్షణ చేయని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని ఉపాధి కూలీలను ఆదుకోవాలి.

కనీస కూలి గిట్టుబాటు కావడం లేదు.

పార్వతమ్మ- ఏపూర్



పని ప్రదేశాలలో కూలీలకు కనీస సౌకర్యాలు లేవు.పనిచేసిన వేతనాలు వెంటనే అందడం లేదు. ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి. ప్రతి కుటుంబానికి 100రోజుల పని కల్పించడం లేదు. ప్రభుత్వం కుటుంబానికి 100రోజుల పని కల్పించాలి.

పర్యవేక్షణచేస్తున్నాం - ఎంపీడీవో హసీం



ఉపాధి హామీ పనులను పర్యవేక్షణ చేస్తూ ఉన్నాం. పని ప్రదేశాల్లో కూలీలకు సౌకర్యాలు లేవని వాటిని కల్పించాలని ఉన్నతాధికారులను కోరాం.కూలీలకు పనిదినాలు కల్పించేందుకు కృషి చేస్తాం.

ఉపాధి హామీచట్టాన్ని రద్దు చేసేందుకు మోడీ కుట్ర

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



కొట్లాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తున్నాదనిసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం మండలంలోని కల్వలపల్లి గ్రామంలో ఆ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్ ప్రచారం లో భాగంగా ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలకు గత రెండు నెలలుగా రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడోసారి నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనిని , ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయడం ఖాయమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, రెండు కోట్ల ఇండ్లు నిర్మాణం చేసి అందిస్తామని, పేదల ఎకౌంట్లో 15 లక్షలు వేస్తామని నల్లధనాన్ని విదేశాల నుండి తీసుకొస్తామని మాటలు చెప్పి నిలువునా మోసం చేసిందన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు మిర్యాల భరత్, సాగర్ల మల్లేష్, శివర్ల వీరమల్లు, వంటపాక అయోధ్య, మాజీ సర్పంచ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి: ఎస్సై

నవతెలంగాణ-నేరేడుచర్ల



యువత సన్మార్గంలో నడవాలని ఎస్సై రవీంద్ర నాయక్ అన్నారు. శనివారం ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఆదేశాల మేరకు దిర్శించర్ల గ్రామం లో పోలీసు కళాబృందం అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మహి ళల, విద్యార్థుల రక్షణ, చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై మరియు విద్యార్థులు ఒత్తిడి అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలని, లక్ష్యం కోసం కృషి చేయాలని పోలీస్ కళాబృందం సభ్యులు పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై రవీంద్ర నాయక్ మాట్లాడుతూ మహిళల రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని,గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా పరిష్కారం చేసుకోవాలని, చట్టాలను చేతుల్లోకి తీసుకోకుండా వాటిని గౌరవించి పోలీస్ వారికి తెలియపరచాలన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఈ కార్యక్రమం నందు పోలీస్ సిబ్బంది హెూంగార్డ్ వెంకన్న, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, క్రిష్ణచారి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

'రాష్ట్ర అభివృద్ధియే బీఆర్ఎస్ ధ్యేయం'

నవతెలంగాణ-నూతనకల్



తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్దే బీఆర్ఎస్ ధ్యేయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోనిఆ పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆ పార్టీ పతాక ఆవిష్కరణ చేసి మాట్లాడారు. గులాబీ జెండా స్వరాష్ట్రం కోసం ఆవిర్భవించిన జెండా అని, పోరాడి సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన జెండా అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమల్రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బత్తుల విజయకుమార్,నాయకులు మహేశ్వరం మల్లికార్జున్,అధికార ప్రతినిధి బత్తులవిద్యాసాగర్, మూరగుండ్ల సైదులు,కొచ్చర్ల బాబు,గిరి,సురేందర్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను ప్రక్షాళన చేయాలి

- బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను ప్రక్షాళన చేసి, విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన ఆహారం అందించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో శనివారం గర్భిణీ కి అందించిన ఆహారంలో ఈగలు పడి చనిపోయి ఉండడం, అంగన్వాడీ కార్యకర్తల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో అనేకం జరుగుతున్నాయని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గత నెలలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కేమెరాలు ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ కార్యకర్తలకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని సూచించారని వెంకటేష్ గుర్తు చేశారు. అధికారులు వెంటనే ముఖ్యమంత్రి సూచనలు అమలు చేసి, పసి పిల్లలకు, తల్లులకు, గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

వైభవంగా శ్రీ లక్ష్మీకోటమైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని బొడ్రాయి బజారులో ఉన్న శ్రీ లక్ష్మీ కోటమైసమ్మ తల్లి ఆలయం ఐదవ వార్షికోత్సవం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు తెల్లవారుజాము నుండి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిపి ప్రత్యేక పూలతో అలంకరించారు.పట్టణ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామినేని. శ్రీనివాసరావు, శ్రీదేవి, ఆవుల. రంగారావు, కామేశ్వరి దంపతులు పీటల మీద కూర్చొని హెూమాలు ప్రత్యేక పూజా కార్యక్రమలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలపాటి. సైదయ్య అమ్మవారికి నైవేద్యాలు, భక్తులకు ప్రసాదాల దాతగా వ్యవహరించి భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బొడ్రాయి పునర్ ప్రతిష్ఠకమిటీ, రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ సభ్యులు ఆవుల రామారావు, మేళ్లచెరువు కోటేశ్వరరావు,నాగుబండి రంగనాథ్, పైడిమర్రి నారాయణరావు, రామినేని శ్రీనివాసరావు, పైడిమర్రి వెంకటనారాయణ, సట్టు నాగేశ్వరరావు, తోట శ్రీను,గంధం రంగయ్య, చింతలపాటి సైదయ్య, వేముల రాముడు, వట్టివేళ్ల రవీందర్ రెడ్డి,గంధం పాండు,ఆలేటి సత్యనారాయణ,వేముల పుల్లయ్య, గౌసిద్దీన్, దాస్, సన్నీరు కొండల్ తదితరులు పాల్గొన్నారు.

'రైతు రుణమాఫీకి ఆగస్టు15 దాకా గడువెందుకు'

నవతెలంగాణ-కోదాడరూరల్

సీఎం రేవంత్రెడ్డి ఎన్నికల వాగ్దానాల్లో నిజాయితీ లేదని, ఏరు దాటాక తెడ్డును తగలేసే కుట్రలు దాగి ఉన్నాయని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తన నోటితోనే డిసెంబర్ 9న చేస్తానన్న రైతు రుణ మాఫీ చేయకుండా, ఆ తరువాత వంద రోజుల గడువు లోగా చేస్తానని నమ్మబలికి ఆమాటనూ నిలబెట్టుకోలేదని గుర్తు చేశారు.పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వల్ల రైతు రుణ మాఫీ ఆగిందని, ఆగష్టు 15 లోగా రుణ మాఫీ చేస్తానంటున్న రేవంత్రెడ్డి మే 13న ఎన్నికల పోలింగ్, జూన్ 4న ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తుండగా ఆగష్టు 15 వరకు అంటే రెండు నెలలకు పైగా సుమారు 70 పాటు ఆగాల్సిన అవసరం ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.రేవంత్రెడ్డి నిజస్వరూపాన్ని గ్రహించి రాష్ట్ర రైతాంగం పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.

పౌరుని చేతి లో బ్రహ్మాస్త్రం సీవిజిల్ : ఎస్పీ

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంబంధించిన ఫిర్యాదులు వెంటనే సీవిజిల్ యాప్ లో ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ చందనా దీప్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధ్యతాయుత పౌరుని చేతిలో బ్రహ్మాసం సీవిజిల్ యాప్ అని, ఇందులో ఓటర్లను బెదిరించడం, ప్రలోభాలకు గురిచేయడం, నగదు, వస్తువులు, మద్యం ద్రవ్యాలు పంపిణీ చేయడం, ప్రజల ఆస్తులను అనుమతి లేకుండా ప్రచారాలకు వినియోగించడం, కుల మత ద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం, ఓటర్లను రవాణా, అసత్య వార్తల ప్రసారం, చెల్లింపు వార్తలు ప్రచురణ, మారణాయుధాలు కలిగి ఉండడం, ఇతర ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను చేయవచ్చని తెలిపారు.

కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు హైకోర్టు షాక్

- ఫోర్జరీ పత్రాలతో కాలేజీ అనుమతి పొందారని ఓయూ జాక్నేత ఫిర్యాదు
- అప్పటి వరకు ఎలాంటి అనుమతులు రెన్యూవల్ చేయొద్దని ఏఐసీటీఈ , జెఎన్టీయూలకు ఆదేశాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు హైకోర్టు షాక్ ఇచ్చిన న్యూస్ పట్టణంలో శనివారం చర్చనీయాంశంగా మారింది. స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నిర్వాహకులు ఫోర్జరీపత్రాలతో అనుమతులు పొందారని , దీనిపై తాను ఢిల్లీలోని ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్లోని జెఎన్టీయూకి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని పట్టణానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకుడు డాక్టర్ భట్టు శ్రీహరి రాష్ట్ర హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటీషన్ 8843/24 పై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఫిర్యాదు దారుడు చేసిన ఆరోపణలపై ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ , హైదరాబాద్లోని జేఎన్టీయూల నిపుణుల కమిటీలను ఏర్పాటు చేసి నాలుగు వారాలలోగా తగు చర్యలు తీసుకోవాలని, అంత వరకు కళాశాలకు ఎటువంటి అనుమతులను పొడగించవద్దని కోర్టు తన ఆదేశాలలో పేర్కొంది. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కోదాడలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఇతరుల భూమిని తనదిగా చూపడంతో పాటు, ఆర్డీఓ సంతకాన్ని ఫోర్జరీ చేసి నాలా కన్వర్షన్ సర్టిఫికెట్ పొందినదని దీనిపై చర్యలు తీసుకోవాలని ఓయూ జేఏసీ నేత జేఎన్టీయూకు ఫిర్యాదు చేశాడు.దీనిపై యూనివర్సిటీ నిపుణుల కమిటీ ఏర్పాటు చేయడంతో వారు లెటర్ నెంబర్ : డీఏఎఫ్ఏ / కిట్స్ – డబ్ల్యూసీ / క్యూయు / కంప్లైంట్/ 2023 తేదీ 04-09-23 న నివేదిక ఇచ్చారు . ఈ నివేదికలో కళాశాల యాజమాన్యం తమదని చెపుతున్న డాక్యుమెంట్ నెంబర్ 9307 / 2007 కు సంబంధించి యాజమాన్యపు హక్కులపత్రాలతో పాటు, దీనికి ఆర్డీఓ ఇచ్చిన నాలా సర్టిఫికెట్లను సమర్పించడంలో విఫలమైందని పేర్కొన్నారు.సమాచార హక్కు చట్టం ద్వారా దీనిని సేకరించిన భట్టు శ్రీహరి దీనిపై చర్యలు తీసుకోవాలని ఏఐసీటీయూ,జేఎన్టీయూలకు 17-02-24 న ఫిర్యాదు చేశాడు. వారు స్పందించకపోవడంతో 18-03-2024 న మరోసారి ఫిర్యాదు చేశాడు. అయినప్పటికీ కనీస చర్యలు తీసుకోకపోవడంతో భట్టు శ్రీహరి రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ నెంబర్ 8843/2024 దాఖలు చేశాడు.దీనిపై వాదనలు విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీవీ.భాస్కర్రెడ్డి ఈ నెల 23న పైఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికైనా ఏఐసీటీయూ, జేఎన్టీయూలు తగు చర్యలు తీసుకోవాలని, అక్రమాలకూ పాల్పడినకిట్స్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు కోరారు.

మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులను ఓడించండి




- వాడవాడలా ఘనంగా మేడే అరుణ పతాకాలు ఆవిష్కరించాలి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా వాడవాడలా అరుణపతాకాలు ఆవిష్కరించి మతోన్మాద విచ్ఛిన్నకర బీజేపీ ఓడించడానికి కార్మిక వర్గం సన్నద్ధం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోన దొడ్డి కొమురయ్య భవన్లో ఆ సంఘం అనుబంధ సంఘాల మేడే సన్నాహక సమావేశం పట్టణ నాయకులు అద్దంకి నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో పెట్టుబడిదారుల, పాలకవర్గాల దోపిడీ అనిచివేతకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న హక్కులు కాపాడుకోవడం కోసం,వర్గా ఐక్యత సాధించడం కోసం పోరాడుతున్న కార్మిక వర్గానికి జేజేలు అని అన్నారు. ఎనిమిది గంటల పని విధానం కోసం ఆనాడు జరిగిన పోరాటాన్ని నేటి బిజెపి ప్రభుత్వం కాలరాశి 12 గంటల పని విధానం తీసుకొస్తుందని విమర్శించారు. మత విద్వేషాలను రెచ్చగొడుతూ కులమత ప్రాంత వైశామ్యాలను సృష్టిస్తూ కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా నల్గొండ పట్టణంలో ఉదయం 8 గంటల వరకు అన్ని యూనియన్ల జెండాలు ఆవిష్కరణ చేసుకొని అనంతరం పట్టణంలో జరిగే భారీ ప్రదర్శనలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సలివోజు సైదాచారి,వివిధ యూనియన్ల నాయకులు పల్లె నగేష్, ఔరేశు మారయ్య, సల్ల యాదయ్య, పేర్ల సంజీవ,కత్తుల యాదయ్య,బుర్ర లింగస్వామి, వెల్గం ఆంజనేయులు, భీమనపల్లి శంకర్, కట్ట శంకరయ్య, లింగయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌను :మోడీ ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక మతోన్మాద పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా 138 మేడే సబ్బండవర్గ కార్మికులు విజయవంతం చేయాలని, భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం బస్టాండ్ వద్ద 138వ మేడే పోస్టర్ను ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 గంటల పని దినం పరిరక్షణకై నాలుగు లేబర్ కోడుల రద్దుకై కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మే1న ప్రపంచ కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను పని గంటల తగ్గింపును సాధించుకున్న పోరాట దినం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను కార్మికులందరూ అరుణ పతాకాలను వాడవాడలా ఎగురవేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు పంజాల



మురళి, నీల అర్జున్, ఇక్కిరి సిద్ధులు, ఇక్కిరి బీరయ్య, ఎలగందుల సిద్దులు ,ఆటో యూనియన్ నాయకులు ఆముదం సిద్ధులు, ,మడిపల్లి రమేష్, ఆంజనేయులు, బిక్షపతి,శీను తదితరులు పాల్గొన్నారు.